# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - ఆదివారం 20 ఏప్రిల్ 2025 ‖ సంపుటి: 9 ‖ సంచిక: 113 ‖ పేజీలు:12 ‖ వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## గగనంలో 'స్మైలీ ఫేస్' అద్భుతం..!



2

## మే2న కేదార్‌నాథ్ ఆలయ ప్రవేశం



భద్రతకు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ థామ్ భరోసా

2

## రేవంత్‌తో మాదిగలకు న్యాయం

ఆంధ్రలో.. మందకృష్ణతో అన్యాయం

రోస్టర్ పాయింట్ 6 కాకుండా 7 శాతం రిజర్వేషన్ కృషి చేయాలి.. మందకృష్ణకు సూచన

జిల్లాల వర్గీకరణపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం

వర్గీకరణ విజయోత్సవ సభకు ప్రతి ఇంటి నుండి తరలిరావాలి: పిడమర్తి రవి

హైదరాబాద్, మనం ప్రతినిధిః నియోజకవర్గాలల్లో ఎస్సీ వర్గీకరణ అమలు విజయోత్సవ సభలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... 30 సంవత్సరాల మాదిగల నిర్వీరామ పోరాట ఫలితంగా.. మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ...మిగతా 2లో



# జపాన్‌లో ఉద్యోగాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్లినప్పటినుంచీ రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడం కోసం దాదాపు అన్ని ముఖ్యమైన సంస్థలతో వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకుంటూ వస్తున్నారు. ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు కోసం 10,500 కోట్ల ఒప్పందం, తోషిబాతో 560 కోట్లతో రుద్రారంలో కొత్త ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఒప్పందాన్నిసాధించారు.

## రెండు జపనీస్ సంస్థలతో టామ్‌కామ్ ఒప్పందాలు

హైదరాబాద్,మనం బ్యూరోః తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్ గ్రూప్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు చేసుకుంది. శనివారం జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులను జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలను కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతుంది. రాజ్‌గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ ...మిగతా 2లో

# మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతుండ్రు

### ఢిల్లీ పరిస్థితిని చూసి గుణపాఠం నేర్చుకోవద్దా ?

తెలంగాణలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి

రాష్ట్ర అభివృద్ధికి మీ చేతనైనంత సాయం చేయండి

జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్, మనం బ్యూరోః తెలంగాణలో పరిశ్రమలు రావాలి...పెట్టుబడులు పెరగాలి అభివృద్ధికి మీరంతా సహరించాలని రాష్ట్ర ముఖ్యమంతి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. శనివారం జపాన్ ఉన్న సీఎం తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతిని సాధించామని తెలిపారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామనీ, నీరు మన ...మిగతా 2లో

## బీజేపీతో కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం



### పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్

హైదరాబాద్, మనం బ్యూరోః కేసుల నుంచి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ నేత కేటీఆర్ బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ...మిగతా 2లో



## బలం లేదు... పోటీలో పెట్టలేదు: కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్ 19: హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో పెట్టలేదని చెప్పారు. ఎన్నికకు హాజరు కావద్దని పార్టీ తరపున విప్ కూడా జారీ చేస్తామని చెప్పారు. హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. "కాంగ్రెస్, టీడీపీ,బీజేపీని ఎదుర్కొని కేసీఆర్ పార్టీ పెట్టారు. కేసీఆర్ దీక్ష, ...మిగతా 2లో

# రికార్డ్ స్థాయిలో యాసంగి పంట

### ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి

కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

127.50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా

ధాన్యం దిగుబడిలో రికార్డ్ సృష్టించిన తెలంగాణ

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్, మనం బ్యూరోః రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో రికార్డ్ స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అవుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రబీ సీజన్‌లో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శనివారం ఎర్రమంజిల్ కాలనీలోని పౌర సరఫరాల శాఖ కేంద్ర కార్యాలయం నుంచి మంత్రి ఉత్తమ్, ఆ శాఖ ముఖ్య ...మిగతా 2లో

## కేంద్రానిది కార్మిక వ్యతిరేక వైఖరి

ఆది నుంచి బీజేపీది అదే తంతు

మే 20న కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ మద్దతు

కాంగ్రెస్‌తో తెలంగాణ ప్రజలు విసిగిపోయిండ్రు? : హరీశ్ రావు



హైదరాబాద్, మనం ప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేటలో శనివారం ...మిగతా 2లో



# ఎక్స్‌టెన్షన్ ఒత్తిళ్లు?

### ప్రభుత్వానికి తలనొప్పి?.. క్యూలో ఐదుగురు ఐపీఎస్‌లు

- పదవీవిరమణ పొందినా ఎక్స్‌టెన్షన్ కోసం చక్కర్లు
- ఇప్పటికే ఏడాది ఎక్స్‌టెన్షన్ పొందిన సందీప్ శాండిల్యా
- మరో ఏడాది ఇవ్వాలంటూ విశ్వప్రయత్నాలు
- అదే బాటలో డ్రగ్స్ కంట్రోల్ డీజీ కమలాసన్‌రెడ్డి
- మాకు ఇవ్వాలంటూ మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ
- నేను సైతం అంటున్నమెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్
- రెండేళ్ల పాటు ఎక్స్‌టెన్షన్ పొందిన ఏఆర్ శ్రీనివాస్
- రిటైర్ అయిన వారికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వడంపై దుమారం

హైదరాబాద్, మనం బ్యూరో: తెలంగాణ పోలీసుశాఖలో ఐపీఎస్ అధికారుల వ్యవహారం ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోంది. పదవీవిరమణ పొందినా సరే, కుర్చీలను వదలడానికి ఏమాత్రం ఇష్టపడటం లేదు. తమకున్న పరిచయాలను అడ్డంపెట్టుకుని పదవీ విరమణ తేదీకి దగ్గరగా ఉన్న ఐపీఎస్‌లతో పాటు, రిటైర్డ్ అయిన ఐపీఎస్ అధికారులు పైరవీలకు పాల్పడుతున్నారు. తమ ఆరోగ్యం బాగా ఉందని, తాము ఇంకా సర్వీసులో కొనసాగేందుకు అవకాశం ఇవ్వడంటూ ఎక్స్ టెన్షన్‌లను కోరుతున్నారు. సర్వీసు రూల్స్ ప్రకారం ఎక్స్‌టెన్షన్ అనేది పూర్తిగా చట్ట విరుద్ధమే. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే, ...మిగతా 2లో

## బీజేపీపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

పర్యావరణ విధ్వంసాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్

- హెచ్‌సియూలో బీజేపీ ఎంపీ అంటూ
- బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- మెదక్ ఎంపి రఘునందన్ రావు



2

## ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు

మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు జరిగిన ఇంటర్ పరీక్షల ఫలితాలను ఈ నెల 22న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విడుదల చేయనున్నారు.

# కేసులతో ఆటంకం?

### కేసు వేసిన సంఘం నేతపై మండిపాటు

### పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు అవకాశం దక్కేనా?

హైదరాబాద్, మనం బ్యూరో: పూర్వ వీఆర్వో, వీఆర్ఏలను తీసుకునే అంశంపై ప్రభుత్వం సుముఖంగా ఉన్నా కోర్టు కేసులు అడ్డంకిగా మారినట్లు సమాచారం. గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేయగా.. భూ భారతి చట్టం-2025 అమలులో భాగంగా గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను పునర్మించాలని ప్రస్తుత ప్రభుత్వం భావించింది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున మొత్తం 10,954 మంది జీపీవో(గ్రామ పరిపాలన అధికారి)లను నియమించాలని ఇప్పటికే నిర్ణయించడం జరిగింది. అయితే సంఘం నేత జీఓ 129 రద్దు చేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వ నిర్ణయానికి ఆటంకంగా మారిందని అధికారులు పేర్కొంటున్నారు.

జీవో-129 ప్రకారం జీపీవోలుగా పూర్వపు వీఆర్వో, వీఆర్ఏలను ఆప్షన్ల ద్వారా తీసుకుంటామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించిన మరుసటి రోజే జీవో-129ను రద్దు చేయాలని కోరుతూ ఓ వీఆర్ఓ సంఘం నేత హైకోర్టులో కేసు ఫైల్ చేశాడు. గత ప్రభుత్వం రెవెన్యూ శాఖలో అవినీతి పరులుగా ముద్రవేసి ఇతర శాఖలలో వీఆర్వో, వీఆర్ఏలను మెర్జ్ చేయడం అప్రజాస్వామికమని భావించిన సీఎం రేవంత్‌రెడ్డి అర్హతలు, ఆసక్తి ఉన్న పూర్వపు వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి వారి మాతృ శాఖ అయిన రెవెన్యూ శాఖలోకి జీపీవోలుగా తీసుకోవాలని నిర్ణయించారు. కానీ గత ప్రభుత్వంలో వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థ రద్దుకు అంగీకారం తెలిపి ...మిగతా 2లో

# భారత్ రానున్న ఎలాన్ మస్క్

అనేక సార్లు వాయిదా పడిన పర్యటన • ప్రధాని మోడీ, ఎలాన్ రెండుసార్లు భేటి

• భారత్‌కు బిలియన్ డాలర్ల పెట్టుబడి • పర్యటన ఖరారును ప్రకటించిన ఎలాన్ మస్క్



వాషింగ్టన్, ఏప్రిల్ 19: టెక్ ప్రపంచ దిగ్గజం,టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఎట్టకేలకు భారత పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడిన మస్క్ పర్యటన ఈసారి ఖరారు కానున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని స్వయంగా మస్క్ ప్రకటించడం విశేషం. ప్రపంచంలోనే అత్యంత టెక్ బిలియనీర్లలో ఒకరైన ఎలాన్ మస్క్, ఈ ఏడాది చివర్లో భారత పర్యటనకు రానున్నట్లు ప్రకటించారు. ఈ పర్యటన, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత తెలుపడం విశేషం. ఇది అమెరికా, భారత్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే విషయంలో కీలకం కానుంది. టెస్లాలో పనిభారం కారణంగా భారతదేశ పర్యటన ఆలస్యం అయిందన్నారు. కానీ ఈ సంవత్సరం చివర్లో జరిగే పర్యటన కోసం తాను చాలా ఆసక్తిగా ఎదురు ...మిగతా 2లో

# గగనంలో 'స్మైలీ ఫేస్' అద్భుతం..!

**న్యూయార్క్, ఏప్రిల్ 19:** ఎన్నో అద్భుతాలకు నెలవైన ఖగోళంలో ఓ అందమైన దృశ్యం ఆవిష్కృతం కానుంది. సౌరకుటుంబంలోని శుక్రుడు, శని, నెలవంక (చంద్రుడు) సమీపంలోకి రానుండటంతో గగనతలంలో 'స్మైలీ ఫేస్' ఏర్పడనుంది. ఏప్రిల్ 25న ఈ దృశ్యం కనిపించనుందని సైన్స్ వెబ్‌సైట్ లైవ్‌సైన్స్ వెల్లడించింది.

ఏప్రిల్ 25న తెల్లవారుజామున ముందు శుక్రుడు, శని, నెలవంక అతి సమీపంలోకి రానున్నాయి. ఒక దగ్గరే కనిపించనున్న ఆ మూడు.. 'స్మైలీ ఫేస్' ఆకృతిని ప్రతిబింబించనున్నాయి. ఆకాశం నిర్మలంగా ఉంటే..సూర్యోదయానికి ముందు అతికొద్ది సమయం మాత్రమే కనిపించనున్న ఈ దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడినుంచైనా వీక్షించేందుకు అవకాశం ఉంది. తూర్పు దిశగా భూమి లేక సముద్రం.. ఒక రేఖ వద్ద ఆకాశంతో కలుస్తున్నట్టుగా ఉన్నదగ్గర దీనిని చూడవచ్చు. ఆ గీతకు ఎగువన శుక్రుడు, కిందివైపు శని.. ఇంకా కిందికి నెలవంక ఒక దగ్గరకు రానున్నాయి.

ఈ రెండు గ్రహాలు నయనాలుగా, నెలవంక చిరునవ్వుతో ఉన్న పెదాలుగా కనిపించనుంది. ఈ వివరాలను అమెరికా అంతరిక్ష సంస్థ నాసా సోలార్ సిస్టమ్ అంబాసిడర్ బ్రెండా కల్బర్ట్‌సన్ వెల్లడించారు. శుక్రుడు, శని ప్రకాశవంతంగా ఉండటంతో వాటిని మామూలుగా వీక్షించవచ్చు. అయితే నవ్వుతున్న చిత్రాన్ని చూసేందుకు మాత్రం స్టార్‌గేజింగ్ బైనాక్యులర్, టెలిస్కోప్ అవసరం కానున్నాయి. ఆకాశంలో ఎలాంటి మేఘాలు లేకపోతే.. అదే సమయంలో ఈ మూడింటి కింద బుధుడిని చూడొచ్చని మీడియా కథనం పేర్కొంది.

# మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతుండ్రు

(మొదటి పేజీ తరువాయి)

సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక అని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారు...ఢిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి ఉందనీ, కేవలం కాలుష్యంతో ఢిల్లీ నగరం స్థంభించే పరిస్థితి ఉంటే మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా అని వ్యాఖ్యానించారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు. ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని పేర్కొన్నారు. ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు ఈ విషయాన్ని మీరంతా గుర్తుంచుకుని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



# మే2న కేదార్‌నాథ్ ఆలయ ప్రవేశం

**డెహ్రాడూన్,ఏప్రిల్ 19:** ఛార్‌థామ్ యాత్ర రాష్ట్రానికి ఆర్థిక పరిపుష్టి కలిగించే కీలకమైన యాత్ర అని,యాత్రికుల భద్రత,సౌకర్యాల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామ్ తెలిపారు. ఛార్ థామ్ యాత్ర ఏప్రిల్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో గంగోత్రి, యమునోత్రి ద్వారాలు ఏప్రిల్ 30న తెరుచుకోనున్నాయి. అనంతరం కేదార్‌నాథ్ తలుపులు మే 2, బద్రీనాథ్ తలుపులు మే 4న తెరుచుకుంటాయని శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ప్రకటించింది. యాత్రలో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూసేందుకు, సురక్షితంగా యాత్రికులు తమ యాత్ర పూర్తి చేసుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామ్ చెప్పారు. ఛార్‌థామ్ యాత్ర సంప్రదాయబద్ధంగా యమునోత్రితో మొదలై బద్రీనాథ్‌తో ముగుస్తుంది.

# జపాన్‌లో ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యంతో గతంలో టామ్ కామ్‌తో కలిసి పని చేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంతో పాటు ఇతర రంగాల్లోనే సహకారం విస్తరించనుంది. ఈ రెండు జపనీస్ సంస్థలు రాబోయే ఒకటి నుంచి రెండు సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగాలను అందించనున్నాయి. హెల్త్ కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలకు ఈ ఒప్పందాలు అద్దం పట్టాయి.



# కేంద్రానిది కార్మిక వ్యతిరేక వైఖరి

(మొదటి పేజీ తరువాయి)

నాడు కార్మిక సంఘాలు నిర్వహించిన సదస్సులో హరీశ్ మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్రం ప్రభుత్వ వైఖరి దుర్మార్గంగా ఉందని విమర్శించారు. బీజేపీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కనీసం ఆసుపత్రుల్లో కూడా మందులు అందుబాటులో లేవని ఆయన ఆరోపించారు.

# బీజేపీపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

**మనం బ్యూరో, హైదరాబాద్:** రాష్ట్రంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తామని గాలి, నీరు కలుషితం కాకుండా చూడాలని చెబుతున్న వాళ్లే...తమ అభివృద్ధిని ఢిల్లీ వాళ్లు భరించలేకపోతున్నారని మాట్లాడుతున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పెద్దగా తేడా లేదని పేర్కొన్నారు. శనివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పర్యావరణ విధ్వంసం జరిగితే....కాంగ్రెస్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తోందని విమర్శించారు. 1965లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం...అటవీ భూములే కాకుండా వృక్ష సంపద సమృద్ధిగా ఉన్న ప్రాంతాలను కూడా అడవులుగా గుర్తించాల్సిన అవసరం ఉందనీ, ఈ విషయాన్ని ఇటీవల కేటీఆర్ పదేపదే ఎందుకు గుర్తు చేస్తున్నారన్నారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన 400 ఎకరాల విధ్వంసాన్ని బీజేపీ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తోందని గుర్తు చేశారు. హెచ్‌సీయూలో బుల్డోజర్ విధ్వంసంపై కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్, భూపేందర్ యాదవ్‌ను కలిసి ఫిర్యాదు చేశామనీ, ఓ బీజేపీ ఎంపీ పాత్ర ఉందంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌సీయూ అంశంపై సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తరువాత భారత ప్రభుత్వం నూరు శాతం చర్యలు తీసుకుందనీ, సాధికారత కమిటీ ముందు హాజరై అవసరమైన డాక్యుమెంటరీ ఆధారాలను సమర్పించిందన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడుతున్న కేటీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 111 జీవోను ఎత్తివేసి లక్షలాది ఎకరాల భూములను కాంక్రీట్ జంగల్‌గా మార్చేందుకు ఎందుకు ప్రయత్నించిందో సమాధానం చెప్పాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

### ఎంఐఎంను గెలిపించేందుకే బీఆర్ఎస్ దూరం : రాజాసింగ్

ఎంఐఎంను గెలిపించేందుకే లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్‌కు బీఆర్ఎస్ దూరంగా ఉందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. భాగ్యనగర్‌ను మజ్లిస్‌కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర పన్నాయని ఆరోపించారు. భాగ్యనగర్‌లో బీఆర్ఎస్‌ను పాతరేస్తామనీ, కాంగ్రెస్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు మజ్లిస్‌ను గెలిపిస్తే మీ రాజకీయ భవిష్యత్ ముగిసినట్లేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు అంతరాత్మ ప్రభోదానుసారం ఓటు వేయాలని ఈ సందర్భంగా రాజాసింగ్ పిలుపునిచ్చారు.

# రికార్డ్ స్థాయిలో యాసంగి పంట

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి డీఎస్ చౌహాన్, జాయింట్ కమిషనర్ ప్రియాంక ఏలె, డైరెక్టర్ ప్రసాద్ తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదిలాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు అంశం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందనీ, ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రబీ సీజన్‌లో రైతాంగం సాగు చేసిన 57 లక్షల ఎకరాలలో 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నామన్నారు. 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసుకుందని వెల్లడించారు. ఈ సంవత్సరం ఖరీఫ్,రబీ సీజన్‌లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందనీ, ఇది తెలంగాణలో మాత్రమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ దేశంలోనే అరుదైన రికార్డ్ నమోదు చేసుకుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 66.7 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే 153.5 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి కాగా ప్రస్తుత రబీ సీజన్‌లో 57 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని తెలిపారు. ఫిలిప్పీన్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం ఎగుమతి చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికే మొదటి దశలో 12,500 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపించగా రెండో దశలో పంపిణీకి రంగం సిద్ధమైందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

# బీజేపీతో కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. గత ప్రభుత్వంలో మంత్రిగా తాను చేసిన అక్రమాలపై చర్యలు తీసుకోకూడదన్న ఉద్దేశ్యంతోనే మోడీకి కేటీఆర్ దాసోహమయ్యారని పేర్కొన్నారు. ఈమేరకు శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో బీఆర్ఎస్ బలహీనత వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదనీ, పదేళ్లపాటు మోడీ తీసుకున్న నిర్ణయాలన్నింటికీ బీఆర్ఎస్ మద్దతివ్వడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకురాలు కవితను మద్యం స్కామ్ నుంచి కాపాడుకోవడానికి బీజేపీకి ఊడిగం చేశారని దుయ్యబట్టారు. బీజేపీకి కట్టుబానిసలా కేటీఆర్ పని చేస్తున్నారనీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఆయన తాపత్రయపడుతున్నారని ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# భారత్ రానున్న ఎలాన్ మస్క్

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్నట్లు సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్ వేదికగా ఎలాన్ మస్క్ వెల్లడించారు. ఎలాన్ మస్క్ భారత పర్యటన ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడింది. వాస్తవానికి ఎలాన్ మస్క్ ఏప్రిల్ 21-22 తేదీలలో భారతదేశానికి రావాల్సి ఉంది. కానీ ఎలాన్ మస్క్ ఏప్రిల్ 21, 22 తేదీల్లో భారతదేశంలో ఉంటారని ముందుగా వార్తలు వచ్చాయి.

ఈ సమయంలో ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కూడా కలుస్తారని, దీంతో పాటు, టెస్లా, అతని బృందం ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ ప్రతినిధులను కలుస్తారని వార్తలొచ్చాయి. కానీ ఇవి ఖరారు కాలేదు. దీనికి ముందు కూడా మస్క్ భారత్ పర్యటన పలు మార్లు వాయిదా పడింది.

### మోడీ, మస్క్ రెండుసార్లు భేటీ

ఈ క్రమంలో ఎలాన్ మస్క్ వచ్చే పర్యటన భారతదేశానికి మొదటి సందర్శన అవుతుంది. ఈ సమయంలో మస్క్ భారతదేశంలో టెస్లా తయారీ కర్మాగారం గురించి కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ, మస్క్ ఇప్పటివరకు రెండుసార్లు కలిశారు. వీరిద్దరూ 2015లో కాలిఫోర్నియాలోని టెస్లా ఫ్యాక్టరీలో కలిశారు. ఆ తర్వాత జూన్ 2023లో న్యూయార్క్‌లో కలుసుకున్నారు. ఎలాన్ మస్క్ భారతదేశంలో 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి గురించి ప్రణాళికలను ప్రకటించనున్నారు.

# తెలంగాణలో.. రేవంత్‌తో మాదిగలకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి వల్ల.. మాదిగలకు న్యాయం జరుగుతుంటే.. ఆంధ్రప్రదేశ్‌లో మందకృష్ణ వల్లే మాదిగలకు అన్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించారు. రోస్టర్ పాయింట్ 6 శాతం కాకుండా 7 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మందకృష్ణ మాదిగ కృషి చేయాలని రవి సూచించారు. వర్గీకరణ విజయోత్సవ సభకు ప్రతి ఇంటి నుండి పాల్గొని సభను జయప్రదం చేయాలని రవి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

పొరుగు రాష్ట్రం ఏపీలో జిల్లాల వర్గీకరణ జీవో వచ్చిన తర్వాత... తెలంగాణలో కూడా జిల్లాల వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పిడమర్తి రవి చెప్పారు. ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాల కార్యక్రమంలో మాదిగ జేఏసి జిల్లా అద్యక్షులు కురుపాటి సుదర్శన్, యూత్ రాష్ట్ర అద్యక్షులు నక్క మహేష్, ఓయూ అద్యక్షులు జోగు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీరెన్ని కుట్రలు పన్నిన రజతోత్సవ సభ సక్సెస్ చేస్తాం

- ఆ రోజు మిగిలేది రేవంత్ రెడ్డి, ఆయన తాబేదార్లు మాత్రమే
- సిల్వర్ జుబ్లీ సభను లైవ్ చూస్తూ కాలక్షేపం చేయండి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్, మనం ప్రతినిధి:** ఏప్రిల్ 27న వరంగల్‌లో బీఆర్ఎస్ సిల్వర్ జుబ్లీ వేడుకలు జరగనున్న సంగతి తెలిసిందే. సభను గ్రాండ్ సక్సెస్ చేసేందుకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు భారీ ధీమాతో ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్ రజతోత్సవ సభ గురించి చెన్నూరులో వేసిన వాల్ రైటింగ్‌ని మున్సిపల్ అధికారులు చెరిపేశారంటూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ట్వీట్ చేశారు. దీనిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. 'కాంగీ కాకుల్లారా, మీరెన్ని కుట్రలు చేసినా ఏప్రిల్ 27న యావత్ తెలంగాణ వరంగల్‌లో ఉండబోతోంది. ఆరోజు మిగిలేది కేవలం రేవంత్ రెడ్డి.. ఆయన అసిస్టెంట్లు మాత్రమే. గాంధీ భవన్‌లో మా సభ లైవ్ చూస్తూ చక్కగా కాలక్షేపం చేసుకోండి'అని ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. ఇప్పుడు ఈ ట్వీట్ పొలిటికల్ సర్కిల్స్‌లో తీవ్ర దుమారం రేపుతోందని ఒక చర్చకు దారీ తీసిందని రాజకీయ విశ్లేషకులు విడమరచి చెప్తున్నారు.

# కేసులతో ఆటంకం?

(మొదటి పేజీ తరువాయి)

అభినందించిన ఓ సంఘం నేత ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా హైకోర్టులో కేసు ఫైల్ చేయడంపై ప్రభుత్వ పెద్దలు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

### యూటర్న్‌కు అవకాశం?

ప్రభుత్వ నిర్ణయాన్ని మెజార్టీ పూర్వ వీఆర్వో, వీఆర్ఏలు అభినందిస్తూ ఇప్పటికే జీపీవోలుగా వచ్చేందుకు ఆప్షన్లు కూడా ఇచ్చారు. కానీ ఓ నేత కారణంగా ప్రభుత్వం యూటర్న్ తీసుకుంటుందా? అని ఆందోళన వ్యక్తమవుతున్నది. మేలు చేస్తుంటే, మరోవైపు కోర్టులో కేసులు వేస్తారా? అంటూ ప్రభుత్వ పెద్దలు ఇప్పటికే ఆ శాఖ ఉన్నతాధికారుల వద్ద తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు రెవెన్యూ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వాస్తవానికి పూర్వ వీఆర్వో, వీఆర్ఏలను జీపీవోలుగా తీసుకుంటే జీపీవోలుగా రావాలనుకునే నిరుద్యోగులకు అవకాశాలు తగ్గుతాయి. అయినా సరే వీఆర్వో, వీఆర్ఏలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఓ అడుగు ముందుకువేసింది. కానీ హైకోర్టులో కేసుల ద్వారా ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్న వ్యక్తుల పట్ల కఠినంగా ఉండాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగానే జీపీవో పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పించే విషయాన్ని పరిశీలి స్తున్నట్లు సమాచారం.

# పోటీలో పెట్టలేదు: కేటీఆర్



(మొదటి పేజీ తరువాయి)

పోరాటంతోనే తెలంగాణ వచ్చింది. ప్రజలు ఏ పాత్ర ఇచ్చినా బీఆర్ఎస్ సమర్థంగా పోషిస్తుంది. చేసినవి చెప్పుకోనందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. 17 నెలల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ బాగా పెరిగింది. ప్రస్తుత ప్రభుత్వం హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల పేరుతో అరాచకాలు చేస్తోంది. రాష్ట్ర బీజేపీ ఎంపీలు కాంగ్రెస్‌ను ఒక్క మాట కూడా అనరు. 17 నెలల్లో తెలంగాణకు బీజేపీ ఒక్క పైసా పని చేయలేదు. హెచ్‌సీయూ భూములపై ప్రధాని మోడీ ఎందుకు విచారణ జరిపించట్లేదు? తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటే. మతం పేరిట రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఆమోదించరు'' అని కేటీఆర్ తెలిపారు.

# ఎక్స్‌టెన్షన్ ఒత్తిళ్లు?

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల కొరత ఉన్నప్పుడు మాత్రమే ఎక్స్‌టెన్షన్‌కు ప్రభుత్వం మొగ్గు చూపాలి. కానీ ప్రస్తుతం ఎక్స్‌టెన్షన్ కోరుతున్న ఐపీఎస్‌ల తీరు మరోలా ఉంది. అనేక మంది ఐపీఎస్‌లు లూప్‌లైన్లలో ఉన్నప్పటికీ, వారంతా పోలీసుశాఖలో విధులు కొనసాగేందుకు సిద్ధంగా ఉన్నా.. వారిని పక్కనబెట్టి రిటైర్డ్ అయిన ఐపీఎస్ అధికారులకు ఎక్స్‌టెన్షన్‌లు ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎక్స్‌టెన్షన్‌లు ఇవ్వడం అనేది ప్రభుత్వానికి భారమే అని చెప్పాలి. అయినా మొహమాటానికో.. ఒత్తిళ్లు.. అధికారి ప్రాధాన్యతను బట్టో, ఇష్టానుసారంగా ప్రభుత్వం ఐపీఎస్‌లకు ఎక్స్‌టెన్షన్ ఇస్తూనే ఉంది. సర్వీసులో ఉన్న ఐపీఎస్‌లకు అన్యాయం చేసేలా.. రిటైర్డ్ ఐపీఎస్‌లకు ఎక్స్‌టెన్షన్‌లు ఇవ్వడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారుతోంది.

జిల్లాల ఎస్పీలు చేసిన వారి నుంచి మొదలు.. సీపీలు.. అడిషనల్ డీజీ.. డీజీ హోదాలో రిటైర్డ్ అయిన అధికారులంతా ఇప్పుడు ఎక్స్‌టెన్షన్ కోసం ప్రభుత్వం వద్దకు క్యూ కడుతున్నారు. తెలిసిన మంత్రినో, లేదంటే వివిధ మార్గాల ద్వారా ఎక్స్‌టెన్షన్‌కు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఎక్కడా ఖాళీ లేకుండా.. అన్ని ఫోకల్ పోస్టింగులు చేసిన ఐపీఎస్‌లు సైతం ఎక్స్‌టెన్షన్‌లు కోరడంపై.. పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే అనేక మంది డైనమిక్ ఐపీఎస్ లు వెయిటింగ్‌తో పాటు..నాన్ ఫోకల్, లూప్‌లైన్లలో ఉన్నప్పటికీ, వారిని కాదని ఉద్యోగ విరమణ పొందిన వారితో పాటు, ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్నవారికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వడంపై ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నందున సీఎం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని బ్యూరోక్రాట్స్ కోరుతున్నారు.

### మరో ఏడాది?

సీఎం రేవంత్‌రెడ్డిని ముగ్గురు ఐపీఎస్‌లు తమకు సర్వీస్ ఎక్స్‌టెన్షన్ ఇవ్వాలంటూ కోరుతున్నారు. వారిలో ఇప్పటికే గతేడాది ఐదో నెలలో పదవీ విరమణ పొంది.. ఏడాదిపాటు ఎక్స్‌టెన్షన్ పొందిన నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్యాకు ఈ ఏడాది మే నెలతో అతని సర్వీసు పొడగింపు కాలం ముగుస్తుంది. అయినా సరే మరో ఏడాది పాటు తనను నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్‌గా పొడగించేలా.. సర్వీసు ఎక్స్‌టెన్షన్ ఇవ్వాలంటూ ప్రభుత్వం దగ్గరకు తన అభ్యర్థనను పంపినట్లు తెలుస్తోంది. నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేసేందుకు అనేక మంది ఐపీఎస్‌లు సిద్ధంగా ఉన్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారులుగా చెప్పుకునే వారంతా, నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేయాలని ఆసక్తి చూపుతున్నారు. కానీ ఇప్పటికే రిటైర్డ్ అయి ఏడాది గడిచి, మరో ఏడాది పాటు సర్వీసు ఎక్స్‌టెన్షన్ పొందిన సందీప్ శాండిల్యా..అదనంగా మరో ఏడాది అదే సీటులో కొనసాగేలా ఎక్స్‌టెన్షన్ కోరడంపై భిన్నాభిప్రయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం మరో ఏడాది అతనికి ఎక్స్‌టెన్షన్ ఇస్తే.. అనేక మంది ఐపీఎస్‌లకు అన్యాయం జరిగే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది.

### కమలాసన్‌రెడ్డిది అదే బాట?

ప్రస్తుతం డ్రగ్స్ కంట్రోల్ డీజీగా పనిచేస్తున్న వీబీ కమలాసన్‌రెడ్డి సర్వీసు కాలం ఈనెల 30తో ముగుస్తోంది. గతంలో ఆయన కరీంనగర్ సీపీగా ఎంతో కాలం పనిచేశారు. అంతకుముందు హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేశారు. ఎక్కడా లూప్‌లైన్ పోస్టింగులో లేకుండా..అన్ని ఫోకల్ పోస్టింగుల్లో కొనసాగిన అధికారిగా ఆయనకు పేరుంది. అయితే ఈనెలతో ఆయన పదవివిరమణ పొందనున్నారు. ఆయన కూడా ఎక్స్‌టెన్షన్ కోరుతున్న ఐపీఎస్‌ల జాబితాలో ఉన్నారు. మరో ఏడాది కాలం తన సర్వీసును ఎక్స్‌టెన్షన్ చేసి, ప్రస్తుతం కొనసాగుతున్న డ్రగ్స్ కంట్రోల్ డీజీ హోదాలోనే కొనసాగించేలా అవకాశం ఇవ్వాలంటూ ప్రభుత్వం వద్ద ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎంతోమంది ఐపీఎస్‌లు వెయిటింగ్‌లో ఉన్నా సరే.. డ్రగ్స్ కంట్రోల్ డీజీగా అతన్నే మరో ఏడాది పాటు ఎలా కొనసాగిస్తారని ఇతర ఐపీఎస్ అధికారులు గుర్రుగా ఉన్నట్లు సమాచారం.

### సత్యనారాయణ.. ఉదయ్‌కుమార్?

ప్రస్తుతం మల్టీజోన్ -2 ఐజీగా కొనసాగుతున్న వీ.సత్యనారాయణ ఈ ఏడాది జూన్ నెలలో పదవీ విరమణ పొందనున్నారు. తన సర్వీసులో అన్నీ దాదాపుగా ఫోకల్ పోస్టింగుల్లోనే కొనసాగారు. రామగుండం, కరీంనగర్ సీపీగా పనిచేశారు. రాచకొండ పోలీసు కమిషనరేట్ జాయింట్ సీపీగా కొనసాగారు. అంతకుముందు సౌత్‌జోన్ డీసీపీగా తన పీరియడ్‌ను కంప్లీట్ చేశారు. ప్రస్తుతం మల్టీజోన్-2 ఐజీగా ఉన్న సత్యనారాయణ, రెండునెలల్లో రిటైర్డ్ కాబోతున్నారు. తనకు స్థానికంగా ఉన్న రాజకీయ నేతల పరిచయాలను ఆసరగా చేసుకుని, తాను సర్వీసులో మరో ఏడాదిపాటు కొనసాగేలా ఎక్స్‌టెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని సమాచారం. ఇందుకోసం ఇప్పటికే జీఏడీతో పాటు, సీఎం వద్దకు తన పేరు వెళ్లేలా రూట్ క్లియర్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఎంఐఎం నేతల అండతో, సీఎం చెవిలో తన ఎక్స్‌టెన్షన్ కోరికను చేరేలా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సత్యనారాయణ రిటైర్డ్ అయ్యాక.. ఆయన పోస్టులో కొనసాగేలా అనేకమంది ఐజీలు క్యూలో ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా మరో రెండు నెలలో తమలో ఎవరికో ఒకరికి అవకాశం వస్తుందని ఎదురుచూస్తున్న క్రమంలో.. సత్యనారాయణ ఎక్స్‌టెన్షన్ కోసం చేస్తున్న ప్రయత్నం ఆందోళన కలిగిస్తోంది. ఇక సత్యనారాయణ బాటలోనే ప్రస్తుత మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్ కూడా ఎక్స్‌టెన్సన్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా సర్వీసులో ఉన్నంతకాలం..ఫోకల్ పోస్టింగులో విధులు నిర్వహించి, తాజాగా ఎక్స్‌టెన్షన్ కోసం పోటిపడటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తతున్నాయి.

### సీనియర్ ఐపీఎస్‌ల బదిలీ ఎప్పుడు?

ఈనెలాఖరు కల్లా ఐజీ, ఆపై స్థాయి సీనియర్ పోలీసు అధికారుల బదిలీలు చేపట్టాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కొన్ని విభాగాలకు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేయాలనే నిర్ణయానికి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చినట్లు సమాచారం. ప్రధానంగా ఇంటెలిజెన్స్ విభాగంలోకి సమర్థులైన ఏడీజీ అధికారులను తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. ఇందుకోసం ఎవరెవరిని ఎక్కడికి బదిలీ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇక డీజీపీ పదవి పొందేందుకు జరుగుతున్న పోటీ విషయంలో సీఎం ఆచితూచి అడుగువేసే అవకాశం ఉన్నది. ప్రస్తుతం కీ పోస్టింగులోనే ఉండి.. డీజీపీ పదవి తనదేనంటూ ఇప్పటికే, ఓ ఐపీఎస్ ఇష్టానుసారంగా ప్రచారం చేసుకోవడంపై సీఎం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. అయన్ను త్వరలోనే కీ పోస్టింగులో నుంచి బదిలీ చేసి, నాన్ ఫోకల్ పోస్టింగు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. మొత్తానికి ఈ నెలాఖరులో ఐజీ, అదనపు డీజీ, డీజీ అధికారుల బదిలీ చేపట్టాలని సీఎం డిసైడ్ అయినట్లు తెలిసింది. ఏదేమైనా ఆరు వేలకు పైగా అధికారులు, కింది స్థాయి ఉద్యోగులను ఇటీవల తొలగించినా... దాదాపు ఐదుగురు అధికారులు తిరిగి పాత పోస్టుల్లోనే నియామకం జరగడం పట్ల అవే పోస్టులను ఆశిస్తున్న అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నిబంధనలు ఆ ఉద్యోగికి వర్తించదా...?

- లోక్ సభ ఎన్నికల విధులకు గైర్హాజరైన సీనియర్ టెక్నీకల్ అసిస్టెంట్...
- ప్రభుత్వ నిబంధనల ప్రకారం యూనిఫామ్ స్టాఫ్ పై వర్తించవా...
- ఆ ఉద్యోగిని కాపాడుతున్నఅధికారులు ఎవరు...ఎందుకంత ప్రేమ





GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE ASSISTANT CONTROLLER, LEGAL METROLOGY, NIZAMABAD.
Procs. No.433/V/2024 Date:06-05-2024

Sub:- Vigilance - Legal Metrology Department – Deployment of Uniformed personnel for Lok Sabha Elections bandobust duties – Deployment of Officers/Staff of Nizamabad zone for Election Bandobust – Information received – Relieving on 09-05-2024 – Orders – Issued – Reg.

Ref:- 1. Lr. No. 612/V/2024, dated:-02-04-2024 addressed to the Director General of Police, Telangana State, Hyderabad.
2. Rc. No. 85/TSLS.Etecs/2024-9, dated:-23-04-2024 of the Director General of Police, Telangana State, Hyderabad.
3. Lr. No. 612/V/2024, dated:-26-04-2024 addressed to the Commissioner of Police, Rachakonda.
4. Head Office instructions, dated:29-04-2024.

Order:-
In view of the instructions issued vide reference cited 1st cited, the following District Legal Metrology Officers, Inspector, Senior Technical Assistants and Technical Assistant of Nizamabad Zone are hereby deployed for General Elections to House of People (Lok Sabha) 2024 bandobust duties.

| Sl. No. | Name | Rank | Equivalent Rank | Working Place | Mobile Number |
|---|---|---|---|---|---|
| 1 | M.Anil Kumar | District Inspector | Inspector | Sangareddy | 8523011449 |
| 2 | MD.Shujath Ali | District Inspector | Inspector | Nizamabad | 9505531567 |
| 3 | P.Sudhakar | Inspector | Sub Inspector | Medak | 9966441128 |
| 4 | N.Balaiah | Senior Technical Assistant | Head Constable | Sangareddy | 9490663945 |
| 5 | K.Ravinder | Senior Technical Assistant | Head Constable | Nizamabad | 9440490511 |
| 6 | M.Anand | Technical Assistant | Constable | Siddipet | 9000648748 |

Therefore, the above District Legal Metrology Officers, Inspector, Senior Technical Assistants and Technical Assistant are hereby relieved from their official duties on 09-05-2024A.N. and they are instructed to report before the Commissioner of Police, Rachakonda on 10-05-2024 by 9 A.M. without fail.

Assistant Controller, Legal Metrology, Nizamabad.

To
The District Legal Metrology Officers, Sangareddy & Nizamabad and Inspector, L.M., Medak for strict compliance.
Sri.N.Balaiah & K.Ravinder, Senior Technical Assistants and Sri.M.Anand, Technical Assistant for strict compliance (through the concerned DLMO's of Nizamabad Zone).
Copy submitted to the Controller, Legal Metrology, Telangana State, Hyderabad for favour of information please.

హైదరాబాద్, ఏప్రిల్ 19(మనంన్యూస్)ః లోక్ సభ ఎన్నికల విధులకు ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులకు హాజరు కావాలని నిబంధనలు ఉన్నపటికీ అధికారులు ఎన్నికల డ్యూటీలో రిపోర్ట్ చెయ్యాలని ఆదేశించినా ఎన్నికల విధులకు హాజరు కాకుండా మెడికల్ లివ్ లో ఉన్నాను అని తప్పించుకున్న ఓ యూనిఫామ్ ఉద్యోగి నిర్వాకం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జోనల్ పరిధిలోని తూనికలు కొలతల శాఖ సంగారెడ్డి కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ టెక్నీకల్ అసిస్టెంట్ ఎన్ బాలయ్య గత కొన్ని సంవత్సరాలుగా సంగారెడ్డి లో తన విధులను నిర్వర్తిస్తున్నాడు. తన విధులకు ఎప్పుడు డుమ్మా కొట్టి మస్తు ఎంజాయ్ చేస్తూ పబ్బం గడుపుతున్న బాలయ్యని గత పార్లమెంట్ ఎన్నికల విధులకు హాజరు కావాలని పై స్థాయి అధికారులు తన పేరు ను ఎన్నికల విధులలో భాగంగా రాచకొండ కమిషనరేట్ లో రిపోర్ట్ చేయాలని ఆదేశించినా ఆ ఆదేశాలను భేఖాతర్ చేసి మెడికల్ లివ్ కు దరఖాస్తు పెట్టుకున్నాడు.నాకు ఆరోగ్యము బాగా లేదు తనకు మెడికల్ లివ్ కావాలని జిల్లా అధికారులకు లీవ్ దరఖాస్తు పెట్టుకున్నాడు. జిల్లా స్థాయి నుండి జోనల్ అధికారుల వరకు బాలయ్య కు లీవ్ శాంక్షన్ చెయ్యలేదు. అయినా తన ఉద్యోగానికి గైర్హాజరు అయి ఎన్నికల విధులకు డుమ్మా కొట్టినా పై స్థాయి అధికారులు స్పందించలేదు అతని పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు . ఇటు ఎన్నికల నియమావళి నిబంధనల ప్రకారం ఎన్నికల విధులకు హాజరు కానీ వారిపై చర్యలు తీసుకోవాలని చట్టం చెబుతున్న జిల్లా స్థాయి అధికారుల నుండి డిప్యూటీ కంట్రోలర్ స్థాయి అధికారుల వరకు సీనియర్ టెక్నీకల్ ఉద్యోగి ని మాత్రం కాపాడుచున్నారు.ఇప్పటికైనా పై స్థాయి అధికారులు ఆ ఉద్యోగి పై చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# కేంద్రం రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు

- మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు




మంచిర్యాల, ఏప్రిల్ 19(మనం న్యూస్)ః కేంద్రం రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పని, అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే బిజెపి పార్టీ ఎజెండా అని మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు మంచిర్యాల నియోజకవర్గం లోని హాజీపూర్ మండలంలో చివరిరోజు ర్యాలీ గ్రామం నుంఛి గడ్ పూర్ గ్రామం వరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షు రాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని డీసీసీ అధ్యక్షు రాలు సురేఖ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ పాదయాత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మ-ముని, మండల కోఆర్డినేటర్, నాయకులు, మహిళా నాయకురాళ్ళు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతాంగానికి నాణ్యమైన విత్తనం,రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రెండు వినూత్న కార్యక్రమాలు
- ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్డాస్ జానయ్య




రాజేంద్రనగర్, ఏప్రిల్ 19 (మనం న్యూస్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 116వ అకడమిక్ కౌన్సిల్ సమావేశం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్డాస్ జానయ్య అధ్యక్షతన శనివారం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం సెమినార్ హాల్ లో జరిగింది. ఈ సమావేశ వివరాలను ఉపకులపతి మీడియాకు వివరించారు. ఆరు నెలల క్రితం విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తాను విశ్వవిద్యాలయంలో అనేక పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టానన్నారు. భవిష్యత్తులోనూ అవి సాగుతాయన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, మార్కెట్ పరిస్థితులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్నాలజీల నేపథ్యంలో శాస్త్రవేత్తల పరిశోధనలు మారాలని ఆయన సూచించారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి కాలానుగుణంగా పునర్వ్యవస్థీకరణ అవుతోందని తాను ఆ దిశగానే వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మార్పులకు శ్రీకారం చుట్టానన్నారు. విశ్వవిద్యాలయంలో సుమారు 300 బోధన సిబ్బంది ఖాళీల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరామన్నారు. ఈ ఎంపిక పూర్తిపారదర్శకతతో చేపడతామన్నారు. ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు పూర్తి న్యాయం చేస్తామన్నారు. విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని అకడమిక్ కౌన్సిల్ నిర్ణయించిందని జానయ్య తెలిపారు. అందులో భాగంగా తొలుత 10 మంది నేపాల్ విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా పీహెచ్డీ చేసిన ప్రతి విద్యార్థికి నెలకి 30 వేల రూపాయలతో ఉపకార వేతనం ఇస్తూ రెండేళ్ల పాటు విశ్వవిద్యాలయంలోనే పోస్ట్ డాక్టోరల్ అకడమిక్ అప్రెంటిస్ షిప్ చేసుకునే అవకాశం ఇస్తూ వారి సేవలను విశ్వవిద్యాలయం వినియోగించుకుంటుందన్నారు. ప్రభుత్వం ఎప్పుడు కొత్త వ్యవసాయ కళాశాలలను ఏర్పాటుచేసినా అందుకు అవసరం ఆయిన చర్యలు తీసుకోవడానికి అకాడమిక్ కౌన్సిల్ సంసిద్ధత వ్యక్తం చేసిందని జానయ్య వివరించారు. అదేవిధంగా రైతాంగానికి మరింత విస్తృత సేవలు అందించడానికి రెండు కొత్త కార్యక్రమాలను త్వరలో అమలు చేయనున్నామని ప్రకటించారు. 'నాణ్యమైన విత్తనం - రైతుకి నేస్తం' పేరిట వచ్చే జూన్ రెండో తేదీన రాష్ట్రంలోని 12 వేల రెవెన్యూ గ్రామాల్లో ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. వరి, కందులు, పెసలు, మినుములు, జొన్న పంటలకు సంబంధించి ఒక గ్రామంలో 3-5 మంది రైతుల చొప్పున సుమారు 40 వేల మంది రైతులకు నాణ్యమైన విత్తనం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా యూరియా వాడకం, పురుగుమందుల సక్రమ వినియోగం, నీటి సమర్ధ యాజమాన్యం వంటి 5-6 అత్యవసర సాగుకి సంబంధించిన అంశాలపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు మే 6వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అన్నదాతల అవగాహన కార్యక్రమం' నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఒక్కో శాస్త్రవేత్త బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థి, పీజీ విద్యార్థులతో కలిసి వారానికి ఒక గ్రామం చొప్పున 6 వారాల్లో 6 గ్రామాలు సందర్శిస్తారని ఉపకులపతి వివరించారు. విశ్వవిద్యాలయాన్ని అత్యుత్తమ 10 ర్యాంకుల జాబితాలో నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆల్డాస్ జానయ్య పిలుపునిచ్చారు. ఈ అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, విశ్వవిద్యాలయ అధికారులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా డాక్టర్ తిప్పర్తి యాదయ్య



రంగారెడ్డి,ఏప్రిల్19(మనం న్యూస్) హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్పెషల్ గ్రేట్ కమిషనర్ వర్గంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ తిప్పర్తి యాదయ్యను శనివారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వివిధ ఉద్యోగ సంఘ నాయకులు ఇంకా హయత్ నగర్ సర్కిల్ అధికారులు సిబ్బంది కమిషనర్ తిప్పర్తి యాదయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ దినేష్ సింగ్, సూపర్ ఇంటెండెంట్లు మహేందర్, విక్రమ్, సుధాకర్ రావు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రోడ్డు సమస్య పరిష్కారం చేసిన హైడ్రా అధికారులు



తుర్కయంజాల్, ఏప్రిల్ 19( మనం న్యూస్)ః మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డు శ్రీరంగాపురం కాలనీ లో ఆక్రమణలకు గురైన రోడ్డును శనివారం హైడ్రా అధికారులు కూల్చివేతల చేపట్టారు. శ్రీరంగాపురం కాలనీ సర్వే నంబర్ 213, 214,215,216 లలో ఉన్న కాలనికి సంబంధించిన రోడ్డును కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయడం జరిగింది. అక్రమంగా 2023 సంవత్సరం నవంబర్ లో ప్రహరీ గోడ నిర్మించి రాకపోకలను నిలిపివేశారు. ఈ విషయమై కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని కాలినివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాలనీవాసుల రోడ్డు సమస్యకు తుర్కయంజాల్ బిజెపి శాఖ నాయకులు మద్దతుగా నిలిచి ధర్నా చేపట్టారు. కాలనీవాసుల ఫిర్యాదుల మేరకు హైడ్రా అధికారులు రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బిజెపి ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కందాల బలదేవరెడ్డి, మాజీ కౌన్సిలర్ కళ్యాణ్ నాయక్, ముత్యాలమ్మ, శ్రీనివాస్, కాలినివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం

- ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి ముందడుగు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరాం




మంచిర్యాల, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం అయిందని, ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి ముందడుగు వేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరాం కోరారు. సింగరేణి ఇతర రాష్ట్రాల విస్తరణలో తొలి అడుగుగా ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో మరిన్ని గనులు, ఇతర ఖనిజ ఉత్పత్తులను కూడా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. నైనీ బొగ్గు గని ప్రారంభంతో సింగరేణి ఎక్కడైనా విస్తరించగలదన్న భరోసా, నమ్మకం అందరిలో కలిగిందన్నారు. నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించిన సందర్భంగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సీఎండీ ఎన్.బలరామ్ కు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నైనీ బొగ్గు బ్లాకు సాధన వెనక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పాటు, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే, వివిధ శాఖల అధికారుల సహకారం ఉందని, తాను ఈ ప్రక్రియలో సమన్వయ బాధ్యతను స్వీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నాన్నట్లు తెలిపారు . తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలంలో అనేక మంది మాజీ సింగరేణి అధికారులు కూడా తమ వంతుగా కృషి చేశారని వారికి కూడా అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థ ఇకపై కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాకుండా ఇతర ఖనిజాల ఉత్పత్తి సంస్థగా కూడా ఎదగనున్నదని, థర్మల్ విద్యుత్తుతో పాటు, పునరుత్పాదక విద్యుత్తు రంగంలో కూడా విస్తరించనున్నదని తెలిపారు. ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ, రాజకుమార్ మాట్లాడుతూ, నైనీ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పాటు ఛైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక కృషి ప్రశంస నీయమని పేర్కొంటూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో సమావేశంలో అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, అధికారుల సంఘం నాయకులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, సీఎంఓఏఐ ప్రతినిధులు కూడా నైనీ బొగ్గు గనిని సింగరేణి సాధించటం ఒక చారిత్రక ఘట్టమని, దీనిలో ఛైర్మన్ కృషి ఎంతో ఉందని ప్రశంసలు కురిపించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభాని నైనీ బొగ్గు గని నుంఛి తీసిన తొలి బొగ్గు పెళ్ళతో ఛైర్మన్ ఉన్న చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించి శాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) సత్యనారాయణ రావు, డెరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ రావు, డెరెక్టర్ (పి.పి అండ్ పా) వెంకటేశ్వర్లు, జి.ఎం. (సీపీపీ) మనోహర్, కార్పొరేట్ విభాగాల అధిపతులు, హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి జీఎం (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖర్ రావు, ఆయా ఏరియాల జీ.ఎం లు పాల్గొన్నారు.

# భూభారతితో సమస్యల పరిష్కారం



- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

చేవెళ్ల, ఏప్రిల్ 19(మనం న్యూస్)ః కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న కొత్త చట్టం భూ భారతితో రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ లోని పద్మావతి కన్వెన్షన్ హాల్ లో ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... భూ సంబంధిత సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, అటువంటివి తలెత్తకూడదనే ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందన్నారు.అదేవిదంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ....ఈ చట్టం రైతులకే మాత్రమే కాదని, ఆఫీసర్లకు కూడా ధైర్యం ఇచ్చిందన్నారు. సమస్య ఎంత తీవ్రమైనదైనా నాలుగు అంచెల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి , టీపీసీసీ కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, చేవెళ్ల , ముడిమ్యాల పిఎసిఎస్ వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ , డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి తదితరు పాల్గొన్నారు.

# సెక్టర్-3 సింగరేణి హైస్కూల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు

- ధ్రువీకరణ పత్రం జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్
- సంస్థ ఛైర్మన్ ఎన్.బలరాం ప్రత్యేక చొరవతో సింగరేణి పాఠశాలలో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి



మంచిర్యాల,ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః సింగరేణి ప్రాంతంలో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ సీఎండీ ఎన్. బలరాం తీసుకున్న ప్రత్యేక చొరవతో సత్ఫలితానిచ్చింది. రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ సెక్టర్-3 పాఠశాలలో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు అయింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శాఖ నుండి ఆ పాఠశాలకు అప్లికేషన్ ను మంజూరు చేస్తూ ఈ నెల 19 న తేదీన సర్టిఫికెట్ జారీ అయింది. సింగరేణి విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏడాది క్రితం సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ సీ.బీ.ఎస్.ఈ వారిని సంప్రదించారు. సింగరేణి పాఠశాలలు అన్ని రకాల సౌకర్యాలతో, ల్యాబ్ లు, క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది కూడా ఉన్నందువల్ల కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతించాలని కోరగా , దీనిపై గత ఏడాది డిసెంబరు నెలలో సీ.బీ.ఎస్.ఈ అధికారుల బృందం రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ ను గత ఏడాది డిసెంబర్ లో, ఈ ఏడాది ఫిబ్రవరిలో సందర్శించి అక్కడ గల వసతుల్ని పరిశీలించారు. సీ.బీ.ఎస్.ఈ బోధనకు ఈ పాఠశాల అనుకూలంగా ఉందని గుర్తించారు. ఈ నేపథ్యంలో మంగళవారం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈ పాఠశాలకు తమ ఆఫ్లియేషన్ నం . 3630560 తో మంజూరు చేస్తూ సర్టిఫికెట్ ను జారీ చేసిందని సీఎండీ ఎన్.బలరాం శనివారం తెలిపారు . 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు సీబీఎస్ఈ తరగతులకు అనుమతులు ఇచ్చిందని, దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ సీ.బీ.ఎస్.ఈ విద్యాబోధన ప్రారంభం కానుందని, సీ.బీ.ఎస్.ఈ బోధనతో సింగరేణి పాఠశాలలకు పూర్వవైభవం చేకూరనున్నదని అన్నారు కార్మిక సంఘాల నాయకులు కూడా ఈ విషయం పై హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీబీఎస్ఈ పాఠశాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కూడా సీఎండీ ఎన్.బలరాం తెలిపారు

# గోవర్ధన్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్, ఏప్రిల్ 19 ( మనం న్యూస్ ) ః మున్సిపాలిటీ పరిధి కోహెడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్యాబ్ ఫోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 4లక్షల50 వేల రూపాయల వ్యయంతో నిర్మించబోయే కిచెన్, మరియు షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి కిచెన్ షెడ్డు వేదిక షెడ్డు క్యాబ్ ఫోర్ ఫౌండేషన్ నిర్వాహకులు కందాల కుషాల్ రెడ్డి తో కలసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ మరియు వేదిక షెడ్డు ఏర్పాటుకు ముందుకు వచ్చిన క్యాబ్ ఫోర్ ఫౌండేషన్ నిర్వాహకులు కందాల కుషాల్ రెడ్డి తన తాత అయిన కందాల గోవర్ధన్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా విద్యాలయంలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.తన నియోజకవర్గ పరిధిలో గల ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కోహెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 సంవత్సరాల క్రితం తాను నిర్మించిన గదులు తప్ప నేటికీ కొత్తగా అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా ఈ పాఠశాల తీరు ఉందన్నారు. ప్రభుత్వ బడుల్లో వసతుల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల పనితీరును, వాటిలో నెలకొన్న సమస్యల పై తనకు నివేదిక సమర్పించాలని, ప్రభుత్వ బడుల్లో చదువుకునే పిల్లలందరూ మన బిడ్డల లాంటి వారిని భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అబ్దుల్లాపూర్మెట్



మండల విద్యాశాఖ అధికారి జగదీశ్వర్ ను ఆదేశించారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తే ఉత్తీర్ణత శాతం పెరగడమే కాకుండా లక్షల రూపాయలు ఫీజులుగా చెల్లించే ప్రైవేటు పాఠశాల వైపు విద్యార్థుల తల్లిదండ్రులు కన్నెత్తి చూడరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి బాయ్, ఉపాధ్యాయులు రాజు, లక్ష్మణ్ , నాయకులు ధనరాజ్ గౌడ్, వంగేటి గోపాల్ రెడ్డి, భూపతి, గల్ల మహిపాల్, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్, కాటేపల్లి రాఘవేందర్ రెడ్డి, జక్కు సందీప్ గౌడ్ ఇబ్రహీంపట్నం డివిజన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్ రెడ్డి సహకార బ్యాంక్ సభ్యులు రాజశేఖర్ మున్సిపల్ సిబ్బంది జవాన్, నాగేష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మనం Manam Editorial సంపాదకీయం

## బండ నుండి మాట పుట్టదు

బండ నుండి మాట పుట్టదు
కొండ నుండి మాట పుట్టదు
మాట పుట్టేది నది నుండి
మాట పుట్టేది ఉదధి నుండి
సాటి దేశానికి సహాయమా
అణుబాంబు మాయలసాక్షి
తోటి దేశానికి సాయమా
అహంకార ఛాయలసాక్షి

నిరసనలో వ్యతిరేకతలో ఆగని అగ్నివృష్టి
అమాయక జనహననంతో ఆగినసృష్టి
అంతకంతకూ ఎర్రబడ్డ వాతావరణం
అనాగరిక దుశ్చేష్టలో అఖండ విధ్వంసం
అనాలోచిత పరాకాష్టలోఅనంత విషాదం

ఎగిరే పిట్టలకు ఉరితాళ్లు
ఎదిగే పైర్లకు సంకెళ్లు
శ్వాసించే హక్కు అందరిది
శాసించే హక్కు ఎవరిది
ఎవరి పైసాచికమో ఎవరి యుద్దోన్మా దమో
మానవత ఘనీభవించింది
ఎవరి ఆగడాలో ఎవరి అహమో
రక్తం ఏరులై పారింది
సమరశంఖం పూరించినవాడా

రణతంత్రం నడిపినవాడా
శిథిలాల శకలాల సమాధుల
వినుతించిన విధివ్రాతల లిఖించినవాడా
కరకుబాణంతో విలవిల్లాడుతూ నేలరాలినపక్షితో
కరుణ పుట్టి బోయవాడు వాల్మి కైనాడు
కళింగ కదనరంగ కళేబరాల కరాలనృత్యంతో
అశోకుడు శోకతప్తుడయ్యాడు
నీలో
మాకో బుద్ధుడు కావాలి
ఐక్యరాజ్యసమితి కి నిబద్ధుడు కావాలి

**- కోటం చంద్రశేఖర్**
9492043348

# ఇంద్రవెల్లి ఏజెన్సీలో రక్తపుటేరులు



ఇంద్రవెల్లి కాల్పుల ఘటనకు 45 ఏళ్లు. ఇది 'స్వతంత్ర భారత జలియన్‌వాలా బాగ్' కథ. ఏప్రిల్ 20, 1981వ సంవత్సరం ఆదిలాబాద్ ఆదివాసీలకు చేదు జ్ఞాపకాలను మిగిల్చిన రోజు. ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలోని ఇంద్రవెల్లిలో ఓవైపు సంత జరుగుతోంది. ఈ సంతలో సరుకులు కొనడానికి వస్తున్న జనం ఒకవైపు ...మరోవైపు గిరిజన రైతు కూలీ సంఘం' సమావేశానికి జనం వస్తున్నారు. సభకు అనుమతి లేదని పోలీసులకు, ప్రజలకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఆ క్రమంలో జరిపిన కాల్పుల్లో 13 మంది ఆదివాసీలు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. అయితే, ఆ సంఖ్య ఎంత అనేది స్థానిక ఆదివాసీలు ఇప్పటికీ ఆ చేదు జ్ఞాపకాలను కథలు కథలుగా వినిపిస్తారు. ఇంద్రవెల్లి పోలీస్ కాల్పుల ఘటనను యావద్దేశం ముక్త కంఠంతో ఖండించింది. కాల్పుల ఘటనతో కుగ్రామంగా ఉన్న ఇంద్రవెల్లి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రతిపక్షాలు, ప్రజాహక్కుల సంఘాలు 'స్వతంత్ర భారత జలియన్‌వాలా బాగ్'గా అభివర్ణించారు. ఏది ఏమైనా తెలుగు దేశ చరిత్రలో అత్యంత పాశవిక చర్యగా నిలిచిపోయింది.

కుమ్రం భీమ్ నుంచి ఇంద్రవెల్లి వరకు

కుమ్రం భీమ్ ఆధ్వర్యంలో ఆదివాసీలు సాగించిన 'జోడేన్ ఘాట్'ను నిజాం అణచివేశాడు. ఆ తర్వాత నిజాం ప్రభుత్వం కొన్ని సంస్కరణలు చేపట్టింది. ఆదివాసీల తిరుగుబాటు మూలాలపై మానవ పరిణామ శాస్త్రవేత్త 'హేమన్ డార్ఫ్' అధ్యయనం సూచనల మేరకు సుమారు లక్షన్నర ఎకరాల అటవీ పోడు భూములకు పట్టాల పంపిణీ చేశారు. ఆదివాసీలను అక్షరాస్యులగా చేసేందుకు ప్రత్యేక స్కూళ్లు, వృత్తి శిక్షణ కేంద్రాలు తెరిచారు. గిరిజన తెగలు, ప్రాంతాలను నోటిఫైడ్ ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించింది. కేస్లాపూర్ నాగోబా జాతర వేదికగా ఆదివాసీల సమస్యలు, ఆర్జీలను పరిష్కరించేందుకు 'దర్బార్'ను ప్రారంభించారు. గిరిజన ప్రాంతాలు, తెగలను గుర్తిస్తూ నోటిఫైడ్ ప్రాంతాలను ప్రకటించి, బయటి ప్రాంత వ్యక్తులపై ఆంక్షలు విధించింది. ఈ చర్యలతో ఆదివాసీలకు కాస్త ఉపశమనం దొరికింది. ఆ తర్వాత హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో విలీనం అయ్యింది. ఆదివాసీ ప్రాంతాలను రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ లో చేర్చారు. అనంతరం రాజ్యాంగబద్ధమైన చట్టాలను తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసీలకు రక్షణ కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ (షెడ్యూల్ ప్రాంతం) భూమి బదలాయింపు చట్టం -1959 తీసుకువచ్చారు. దీనికి 1970 సంవత్సరంలో మార్పులు చేశారు. దీన్నే 1/70 ( వన్ ఆఫ్ సెవంటీ) చట్టంగా పిలిచారు. ఈ రకంగా పకడ్బందీ చట్టాలు వచ్చినా... అందులోని లోపాలతో పెద్ద విస్తీర్ణంలో ఆదివాసీల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. అంతేకాకుండా 1971 నాటికి గుడిహత్నూర్, ఆసిఫాబాద్, కరీంనగర్, నిర్మల్ ప్రాంతాలను కలుపుతూ రోడ్డు సౌకర్యం ఏర్పడి బయటి వ్యక్తుల రాకపోకలు పెరిగాయి. దీంతో ఈ ప్రాంతానికి వలసలు పెరిగాయి. వడ్డీ వ్యాపారులు క్రమంగా ఆ ప్రాంతాల్లో బలపడ్డారు. ఆదివాసులుగా గుర్తించని బంజారా/లంబాడాల చేతుల్లోకి భూమి, అధికారాలు మారుతుండటంతో గోండ్ ఆదివాసీల ప్రాబల్యం రోజురోజుకూ తగ్గుతూ వచ్చింది. ఇలా జీవనాధారమైన భూములు, పుట్టిన ప్రాంతంలోనే తమ అస్తిత్వం అన్యాక్రాంతం కావడం ఇంద్రవెల్లి పోరాటానికి కారణమైంది. ఈ క్రమంలో 1983లో ఇంద్రవెల్లి కాల్పులు జరిగిన ప్రాంతంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలో భాగంగా అమరవీరుల స్థూపం నిర్మించారు. అక్కడి ప్రజలకు కొన్ని మౌలిక సదుపాయాలను కల్పించింది. ప్రతి ఏటా ఏప్రిల్ 20న పెద్ద ఎత్తున అక్కడి ఆదివాసుల ఏకమై స్మరించుకోవడం జరుగుతుంది.



భూ పోరాటం కొనసాగింపు... లక్ష కిలోమీటర్ల రథయాత్ర

ఇంద్రవెల్లి ఘటనకు 45 ఏళ్లు గడిచిన...అక్కడి ప్రజల జీవితాలలో ఆశించిన పురోగతి లేదు. నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు ఇంకా అందరికీ అందుబాటులో లేదు. ఉపాధి లేక కూలీలుగా జీవితాలను వెల్లదీస్తున్నారు. భౌతిక పురోగతే తప్ప, ప్రజల జీవన ప్రమాణాలలో మెరుగుదల అంతంత మాత్రమే. ఆదివాసీ తెగల అస్తిత్వ పోరు ఆగడం లేదు. ఆదివాసీల భూసమస్యలు చాలా వరకు అపరిష్క ృతంగానే మిగిలిపోయాయి. అదే సందర్భంలో ఆదివాసీలు, లంబాడ గిరిజనుల మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో గత ఏడాది సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీల ఉప వర్గీకరణ సబబే అని తీర్పునివ్వడం జరిగింది. వీరిలో కూడా అంతర్గత అంతరాలు ఉన్నాయని స్పష్టం చేసింది. దీంతో జనాభా ప్రాతిపదికన వారికి విద్యా, ఉద్యోగాల్లో వారి రిజర్వేషన్ లలో ఉప వర్గీకరణను వర్తింపచేయాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఇటీవల తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఉప వర్గీకరణ చట్టం తెచ్చాయి. ఎస్టీలలో కూడా ఉపవర్గీకరణ జరగాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అప్పుడే సమాన అవకాశాలు లభిస్తాయి. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన బీసీ, ఎస్సీ, ఎస్టీలలో మెజార్టీ ప్రజల చేతిలో భూమి లేదు. వారికి ఈ రాజ్యంలో వాటా లేదు. అన్ని రంగాల్లో వారు వెనుకబడ్డారు. అగ్రవర్ణ పెత్తందారుల ఆధిపత్యమే కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇటీవల బీసీ,ఎస్సీ, ఎస్టీ హక్కులు, రాజ్యాధికార జేఏసీ మరియు ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో 'మాభూమి' పేరుతో లక్ష కిలోమీటర్ల రథయాత్ర కార్యక్రమం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభమైనది. దీన్ని డాక్టర్ విశారదన్ మహారాజు గారు ఏప్రిల్ 14, 2025 అంబేద్కర్ జయంతి రోజున శ్రీకారం చుట్టారు. ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం కూడా ఆనాడు కొమురం భీమ్ సాగించిన భూ పోరాటం మరియు సామాజిక సమస్యల పరిష్కారం దిశగానే కొనసాగుతుంది.

**(ఇంద్రవెల్లి ఘటనకు 45 ఏళ్లు సందర్భంగా..)**

**- సంపతి రమేష్ మహారాజ్**
7989578428

# ఆధునిక యువభారత స్వాప్నికుడు 'నారా'

భారతదేశ రాజకీయ రణరంగంలో అలుపెరుగని బాటసారి, రాజకీయ చతురుడు, అత్యధిక కాలం పాటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడిగా సేవలు అందించిన రైతు బిడ్డ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు. 20 ఏప్రిల్ 1950 రోజున ఏపీ రాష్ట్ర తిరుపతి సమీప చిన్న గ్రామం నారావారిపల్లిలో అమ్మనమ్మ-కర్జిన నాయుడు దంపతులకు జన్మించిన నారా చంద్రబాబు నాయుడు శేషాపురంలో ప్రాథమిక పాఠశాల, చంద్రగిరిలో ఉన్నత పాఠశాల, 1972లో శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల నుంచి బి ఏ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో ఎం ఏ పట్టా పొందారు. కళాశాల విద్యార్థిగా నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకొని విద్యార్థి యూనియన్ లీడర్‌గా రుజువు చేసుకొని యూత్ కాంగ్రెస్ నాయకుడిగా రాజకీయరంగ ప్రవేశం చేశారు.

యువజన కాంగ్రెస్ నాయకుడిగా:

1975 ఎమర్జన్సీ కాలంలో సంజయ్ గాంధీతో దగ్గరి సంబంధాలను కలిగి కాంగ్రెస్ ముఖ్య నాయకుల దృష్టిని ఆకర్షించారు. 1978 - 83 మధ్య కాంగ్రెస్ నుంచి చంద్రగిరి నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికైనారు. తర్వాత కొద్దికాలం పాటు రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థకు డైరెక్టర్‌గా, తర్వాత తన 28వ ఏటనే రాష్ట్ర సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య, పశు సంవర్ధకశాఖ, పాడి పరిశ్రమ, చిన్న తరహా నీటి పారుదలశాఖ మంత్రిగా పదవిని చేపట్టారు. చంద్రబాబు సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడే 1981లో ఎన్‌టిఆర్ కుమార్తె భువనేశ్వరీని వివాహమాడారు.

తెలుగు దేశం పార్టీ నాయకుడిగా సేవలు:

ఆంధ్రప్రదేశ్‌ను ఏకపక్షంగా పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా 1982లో ఎన్‌టిఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ జోరులో 1983లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి ఎన్‌టిఆర్ తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడడం, ఆ ప్రభంజనంలో హేమాహేమీలందరు ఎన్నికలో ఓడిపోయారు. ఆ సమయంలో కాంగ్రెస్ అభ్యర్థిగా నారా చంద్రబాబు కూడా ఓడిపోయారు. ఎన్‌టిఆర్ నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీని వదిలి తెలుగు దేశం పార్టీలో చేరారు చంద్రబాబు. టిడిపీలో చేరిన చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ విధివిధానాల రూపకల్పనలో చురుకైన భూమికను నిర్వహిస్తూ పార్టీ తెర వెనుక సూపర్ పవర్ స్థాయికి ఎదిగి పోతూ 1985లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 1984లో తెలుగుదేశం ప్రధాన నాయకులు నాదెండ్ల భాస్కర్ రావుతో చేతులు కలిపిన కాంగ్రెస్ ఎన్‌టిఆర్‌కు వ్యతిరేకంగా దొడ్డిదారిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఈ సందర్భంలో నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ చతురతను ప్రదర్శించి 31 రోజుల్లో తిరిగి ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని ఏర్పరచగలిగారు. 1989లో జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు ఎంఎల్ఏగా గెలిచినప్పటికీ మెజారిటీ సాధించని కారణంగా తెలుగు దేశం పార్టీ ప్రతిపక్షనాయకుడిగా చంద్రబాబు నాయుడు సేవలు అందించారు.

అత్యధిక కాలం పాటు ముఖ్యమంత్రిగా విశిష్ట సేవలు:

1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపీ గెలవడంతో ఎన్‌టిఆర్



తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మి పార్వతిని ఎన్‌టిఆర్ వివాహమాడడం, పాలనలో ఆమె జోక్యం పెరగడంతో మామపై తిరుగుబాటు చేసి 1995లో మొదటి సారి సిఎంగా పదవి చేపట్టడంతో మొదలైన రాజకీయ చాతుర్యం దేశ రాజకీయాలలోనే సంచలనం కలిగించారు. 1995-2004 మధ్య 9 ఏండ్ల పాటు (1999 ఎన్నికల విజయం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సిఎంగా పని చేస్తూ హైదరాబాదులో ఐటీ రంగానికి పునాదులు వేయడం ప్రారంభించారు. నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, యూకె ఒకప్రధానాంశం టోనీ బ్లేయిర్లను హైదరాబాదుకు రప్పించిన సమావేశం ఏర్పాటు చేసి సంచలనం సృష్టించడా ప్రపంచ దృష్టిని సహితం ఆకర్షించగలిగారు. నాటి ఆంధ్రప్రదేశ్ను భారత దేశ సరి కొత్త సమాచార-సాంకేతిక కేంద్రంగా మార్చగలిగారు. విజన్ 2020 పేరుతో తక్కువ ఖర్చుతో విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధిని పరుగులెత్తించగలిగారు. సాగుబడి లాభసాటి కాదనే నినాదంతో 2004 ఎన్నికల్లో రైతుల ఆక్రోశంతో ఘోరంగా ఓటమి చవి చూడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి గెలిసి తొలి ఏపీ సిఎంగా పదవిని చేపట్టారు. 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన వైఎస్ఆర్ పార్టీ చేతుల్లో ఓటమి చవి చూసారు. ఇటీవల 2024లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కూటమితో టీడీపీ గెలిచి మరో మారు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసి రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులెత్తించే ప్రయత్నాలు చేస్తున్నారు.

చంద్రబాబునాయుడును వరించిన పురస్కారాలు, చుట్టు ముట్టిన వివాదాలు:

28వ ఏటనే శాసనసభ సభ్యుడిగా, మంత్రిగా పని చేసిన చంద్రుడు ఉమ్మడి ఏపీకి అత్యధిక కాలం సిఎంగా సేవలు అందించారు. విభజన తర్వాత ఏపీ తొలి సిఎంగా ఎన్నికై తనదైన పాలనను కొనసాగించగలిగారు. ఏపీ అసెంబ్లీ ప్రతి పక్షనాయకుడిగా పని చేసిన నాయుడు సౌత్ ఏసియన్ ఆఫ్ ది ఇయర్, ఐటి ఇండియన్ ఆఫ్ ది మిలినియం, బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్, సిఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆదర్శ సిఎం, ట్రాన్స్‌ఫార్మాటివ్ సిఎం లాంటి పలు పురస్కారాలు/గుర్తింపులు పొందిన నారా చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో గాఢమైన విమర్శలు, వివాదాలను కూడా ఎదుర్కొన్నారు. ఓటుకు నోటు కేసు,టీటీడీ బోర్డు అవకతవకలు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ లాంటి వివాదాలను ఎదుర్కొంటూనే, రెండు వారాల పాటు రిమాండ్ విధింపును సహితం అనుభవించారు. బాబుకు ఏకైక సంతానంగా నారా లోకేశ్ ప్రస్తుతం ఏపీ మంత్రిగా కొనసాగుతున్నారు.

సుధీర్ఘకాలం ముఖ్య మంత్రిగా విశిష్ట సేవలు అందించిన చంద్రబాబు, హైదరాబాదును సైబరాబాదు టవర్‌గా, భారత ఐటి హబ్‌గా మార్చడానికి చేసిన కృషి వల్ల తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. వయస్సుకు సంబంధించిన సమస్యలను అధిగమిస్తూ నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలుపడానికి బీజేపీతో కలిసి పావులు కదుపుతూనే, అమరావతి కేంద్రంగా రాష్ట్ర సుస్థిరాభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు విశ్వ ప్రయత్నాలను చేస్తున్నారు.

**(20 ఏప్రిల్ నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా)**

**- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

# సమానత్వమా? నువ్వెక్కడ!



దేశ జనాభాలో సగ భాగం ఉన్న మహిళలు పురుషులతో పాటు సమానమేనని భారత రాజ్యాంగం చెబుతోంది. సమాన అవకాశాలు కల్పిస్తామని పాలకులు తరచూ చెప్తుంటారు. కాని వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదికలో తేలింది. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమానత్వం కోసం మహిళలు వందేల్లు నిరీక్షించాలని అంతే కాకుండా స్త్రీ,పురుష అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. 2006 నుంచి పోలిస్తే ఈ ఏడాది స్త్రీ,పురుషుల అసమానతలు పెరిగాయని ప్రపంచ ఆర్థిక ఫోరం తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా 144 దేశాల్లోని విద్య, వైద్య,రాజకీయ, ఆర్థిక విషయాల్లో మహిళల భాగస్వామ్యంపై అధ్యయనం చేసిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమగ్ర నివేదికను రూపొందించింది. మగవాళ్ళకు వున్న అవకాశాల్లో స్త్రీలకు కేవలం 68 శాతం మాత్రమే ఉన్నాయని నివేదికతెలిపింది.

వివక్షత, శ్రమ దోపిడీ, లింగ అసమానతలు స్త్రీల పాలిట శాపమైంది. స్త్రీలను కేవలం సెక్స్ సింబల్‌గా చూసే వాతావరణం చోటు చేసుకోవడం. స్త్రీలను రెండవ తరగతి పౌరులుగా గుర్తించే స్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోందని ఆ నివేదిక స్పష్టం చేసింది. బడిలో చదువుకునే చోట పాఠ్యపుస్తకాలలో లింగ వివక్షతపై పాఠ్యాంశాలు చోటు చేసుకున్నాయని తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో పురుషులతో పాటు మహిళలు సమానంగా అభివృద్ధి కావాలంటే మరో 83 ఏళ్లు పడుతుందని 2016సంవత్సరంలో అంచనా వేశారు. ప్రభుత్వాలు చేపట్టిన చర్యల వల్ల విద్య, ఆరోగ్యం విషయంలో మహిళల పరిస్థితి కొంత మెరుగ్గానే ఉంది. కానీ ఆర్థిక, రాజకీయ విషయాలు ఆశించినంతగా మెరుగుపడలేదు. ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది అని తేలింది. ఉద్యోగ రంగంలో సమానత్వం రావాలంటే మహిళలు 217 యేళ్లు ఎదిరిచూడాలని అప్పటి పరిస్థితులు స్త్రీ, పురుష సమానత్వ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తెలిపింది. ప్రపంచ దేశాలలో స్త్రీ పురుషుల అసమానతలు ఎక్కువగా వున్నాయి. అభివృధి చెందిన దేశాలతో పోలిస్తే అభివృద్ధి చెందుతున్న వర్ధమాన దేశాలలో స్త్రీలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీ పడుతున్నప్పటికీ ఉపాధి, ఉద్యోగ,ఆర్థిక, రాజకీయ రంగాలలో తీవ్ర వివక్షతను ఎదుర్కొంటున్నారు. మన పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, చైనాలో స్త్రీల పరిస్థితి మన దేశం లోకన్నా మెరుగుగా వుంది. మహిళలకు గోవా సురక్షిత ప్రాంతమని బీహారులో, స్త్రీలకు రక్షణ తక్కువ వుందని ఫోరం తెలిపింది.

దేశంలోని మహిళా ఆరోగ్యం విషయంలో కేరళ ప్రథమ స్థానంలో వుండగా సిక్కిం తమిళనాడు, కర్ణాటక, ఏపీ, గోవా, మహారాష్ట్ర తర్వాత స్థానాల్లో వున్నాయి. విద్య,వైద్య,ఆర్థిక రంగంలో తెలంగాణ11వస్థానంలో ఉండగా, ఏపి12 స్థానంలో వున్నది. సమాన పనికి సమానవేతన విధానంఅమలులో లేకపోవడం వల్ల స్త్రీ పురుషుల వేతనాల్లో వివక్ష చూపిస్తున్నారని ఫోరం నివేదికలో తెలిపింది. మహిళలు చేసే ఇంటి పనికి విలువ కట్టడం లేదు. ప్రజల ఆలోచన విధానం మారాలి. ప్రభుత్వం నూతన విద్యావిధానంలో మహిల పట్ల గౌరవం మహిళా సాధికారిత మహిళా స్థాయిని పెంచే పాఠ్యాంశాలు విద్యా సంస్థల్లో ప్రవేశ పెట్టాలి. ప్రభుత్వం బాల్య దశ నుంచే కుటుంబంలో సమాజంలో మహిళల పట్ల గౌరవం పెంచే చర్యలు చేపట్టాలి. చైతన్య సదస్సులు నిర్వహించాలి. మహిళా హక్కుల రక్షణ, భద్రత చట్టాల మీద మహిళా సంఘాలకు అవగాహనచైతన్య సదస్సులు నిర్వహించాలి. యూనివర్సిటీల్లో మహిళా అధ్యయన పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు మహిళా సాధికారిత మహిళా హక్కుల రక్షణే మానవ హక్కుల రక్షణ లక్ష్యంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్త్రీ పురుషులకు సమాన అవకాశాలు కల్పించాలి. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి. దేశ రాజకీయాలలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేజన్స్ ప్రవేశ పెట్టి మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. మానవాభివృద్ధి సాధనలో మహిళాభ్యుదయానికి పెద్దపీట వెయ్యాలి.

**- నేదునూరి కనకయ్య**
9440245771

## ఎర్ర శాలువా...

దినమంతా కంపు కొట్టే
అశుద్ధ వార్తా వాసనలు చూసీ చూసీ
ఇక లాభం లేదనీ
మనసును ప్రయాణ చక్రాలకు ముడేసా
వారాంతంలో అక్కడికి వెళ్ళా
అదే..సుందరయ్య విజ్ఞాన కేంద్రం
సమూహం వెల్లివిరిసింది
లౌకికత్వం కోడై కూసింది
సాహిత్య సౌరభాలు ఏకధాటిగా
పీల్చుకుని.. ఊపిర్లాదుకున్నాను
పంకాగాలి కాస్త తగులుతున్న
సీటొక్కటి చూసుకుని
కూలబడి పోయాను.. కూసిన్ని నీళ్ళు తాగి
కవి దిగ్గజాల వాక్ ఝరికీ
నన్ను నేను కోల్పోతున్న తరుణంలో
నా పక్కనే పరుచుకున్న ఎర్ర శాలువా
నన్ను తాకుతూ మందలించింది
ఎవరైనా కుర్చీ కోసం వేసారో.....
ఎవరి నుంచైనా అదే జారిపోయిందో...
దాని పూర్వ కథ తెలియదు కానీ
మదిలో మనో నేత్రాన్ని తట్టింది
దాన్ని మరింతగా తడిమి చూసా
ఎన్నో చెమట చుక్కలు.. మరెన్నో కన్నీటి లెక్కలు
దాని మడతల్లో దాగున్నట్టనిపించింది
గుప్పుమన్న అక్షరాల వాసనొచ్చింది
మోసిన..రాసిన సాహిత్య పుస్తకాల
కీర్తినంతా అదే చుట్టేసుకున్నట్టనిపించింది
వస్త్రం ఓ గొప్ప సంకేతం సుమా..
అరుణ వర్ణంతో గుండెనెంత మండిస్తొందో
ఎన్ని విప్లవ భావాలు అందులో
పోగులు పోగులుగా పొదగ బడ్డాయో
ఆ ఎర్ర శాలువాను నాతో
తెచ్చేసుకుందాం అనుకున్నా... కానీ..
పురా స్మ ృతుల్ని కప్పుకున్న అది
నాకెంతో బరువనిపించింది
బాధ్యతాయుతమైన వలువనిపించింది
వందనాలతో
దాన్నక్కడే వొదిలి కదిలా..!

**- డా. కటుకోఝ్వల రమేష్**
9949083327

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@ gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు. - ఎడిటర్**

# హిందూ మహాగ్రంథాలకు యునెస్కో గుర్తింపు!



ప్రపంచ వారసత్వ దినం లేదా అంతర్జాతీయ జ్ఞాపక చిహ్నాలు, ప్రదేశాల దినం సందర్భంగా 18 ఏప్రిల్ 2025 రోజున యునెస్కో మెమొరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్ జాబితాలో మన భారత దేశానికే గర్వకారణమైన భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్రం చోటు దక్కడం సంతోషాన్ని కలిగించింది. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 72 దేశాలకు/ఇతర అంతర్జాతీయ సంస్థలకు చెందిన 74 రాతప్రతులను ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో చేర్చడం, అందులో 2 మన గ్రంథాలు చోటు దక్కించుకోవడం సముచితంగా ఉన్నది. వీటితో కలిపి ఇప్పటి వరకు 570 రాతప్రతులు లేదా సంస్థలు యునెస్కో జాబితాలో చోటు దక్కించుకున్నాయి. హిందూ మతానికి చెందిన ఏకైక అద్భుతమైన ఆధ్యాత్మిక గ్రంథం. మహాభారతంలో భాగంగా రాయబడిందనీ దాదాపు 5వేల సంవత్సరాల క్రితం చెప్పబడిన భగవద్గీత మన జీవన విలువలను భగవంతుడే కృష్ణుడి రూపంలో బోధించిన జీవిత పాఠం. వేద వ్యాసుడు సంస్క ృతంలో రచించిన మహాభారత ఇతిహాసంలోని భీష్మ పర్వం 25వ అధ్యాయం మొదలు 42వ అధ్యాయం వరకూ 18 అధ్యాయాలు 700 శ్లోకాలుగా భగవద్గీత చెప్పబడింది. భగవంతుడి ఉపదేశమే భగవద్గీత పవిత్ర గ్రంథంగా హిందూ సమాజాన్ని నిత్యం జాగృత పరుస్తున్నది. సాక్షాత్తు కృష్ణ భగవానుడే తన శిష్యుడైన అర్జునుడికి బోధించిన జ్ఞానమే గీతోపనిషత్తు లేదా గీతగా కూడా బహుళ ప్రచారం పొందింది. ఉపనిషత్తుల సారం, కర్తవ్యనిర్వహణ పాఠం, పాపహరణకు మార్గమని విశ్వసిస్తూ భగవద్గీతను ఆచరించడం కొనసాగుతోంది. భగవద్గీతలో 18 అధ్యాయాలు లేదా యోగాలు ఉండగా, వాటిలో 1-6 వరకు కర్మషట్కము, 7-12 వరకు భక్తిషట్కము, 13 - 18 వరకు జ్ఞాన షట్కము అని పిలుస్తారు. భగవద్గీతలోని 18 యోగాల్లో అర్జున, సాంఖ్య, కర్మ, జ్ఞాన, కర్మసన్యాస, ఆత్మసంతృప్తిని, జ్ఞానవిజ్ఞాన, అక్షర పరబ్రహ్మ, రాజవిద్యా రాజగుహ్య, విభూతి, విశ్వరూప్, భక్తియోగ, క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ, గుణత్రయవిభాగ, పురుషోత్తమప్రాప్తి, దైవాసుర



సంపద్విభాగ, శ్రద్ధాత్రయ విభాగ, మోక్షసన్యాస యోగాలు ఉన్నాయి. భారత్ దేశ భాషలతో పాటు అనేక విదేశీ భాషల్లో కూడా అనువదించబడిన భగవద్గీత చూపిన మార్గాన్ని ఎంచుకున్న గాంధీ, రామకృష్ణ పరమహంస, వివేకానంద లాంటి మేధావులు మనకు నిత్యం ప్రేరణగా నిలుస్తున్నారు. యునెస్కో మెమొరీ ఆఫ్ ది వరల్డ్ జాబితాలో చోటు దక్కించుకున్న నాట్యశాస్త్రాన్ని నాట్యవేదంగా కూడా పిలుస్తున్నారు. శాస్త్రీయ, సాంస్క ృతిక కళలకు సంబంధించిన అన్ని అంశాలను కలిగి ఉన్న వివరణాత్మక గ్రంథం భారత నాట్యశాస్త్రం. మహర్షి భరతుడు రచించాడు. నాట్య విద్యలో వెలువడిన అఖిల గ్రంథాల్లోకి ప్రమాణమైనది నాట్యశాస్త్రం. నాట్యశాస్త్రంలో 36 అధ్యాయాలు, 6000 శ్లోకాలు ఉన్నాయి.

నాట్యానికి ప్రయోజనాలు అనేకం.అన్నింటిలోకి మహారసమే నాట్యశాస్త్ర ప్రధాన ప్రయోజనం. నాట్యశాస్త్ర గ్రంథంలో వేదిక నిర్మాణం, భావ-రస సిద్ధాంతం, భావ వ్యక్తీకరణ, నటనా శైలులు, శరీర కదలికలు లేదా అభినయం, అలంకరణ-దుస్తులు, కళా దర్శకుడి పాత్ర, సంగీత వాయిద్యాలు, కళతో సంగీతాన్ని ఏకీకృతం చేయడం లాంటి ప్రధాన అంశాలు ఉన్నాయి. అన్ని కాలాలకు అనుగుణంగా ఉన్న ఈ మహాగ్రంథాల నుంచి ప్రపంచ మానవాళి ఎన్నో జీవన విలువను నేర్చుకోవలసి ఉన్నది. హిందువులకు గర్వకారణంగా నిలుస్తున్న భగవద్గీత, నాట్యశాస్త్ర లోతులను తెలుసుకొని, జీవన సన్మార్గాన్ని ఎంచుకొని మోక్షం పొందడానికి మనవజాతి పాటు పడాలి. మన సంస్క ృతి సంప్రదాయాలను, వారసత్వ సంపదలను కాపాడుకుంటూ ఇతిహాసాల నుంచి ముక్తి మార్గాలను తెలుసుకుంటూ జీవనయానం చేద్దాం.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నిమ్స్ వైద్య బృందము

- సమస్య ఎక్కువ ఉన్నవారికి రిపోర్టుల తర్వాత నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సలు
- మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు



**మంచిర్యాల, ఏప్రిల్ 19 (మనం న్యూస్):** మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలంలో తాళ్ల గురజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాల గురజాల గ్రామాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశానుసారం రాష్ట్రంలోని నిమ్స్ వైద్య బృందము శనివారం సందర్శించడం జరిగిందని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు తెలిపారు . ఈ సందర్భంగా మాల గురజాల గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ , డాక్టర్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధాకర్ నాయక్ , నిమ్స్ నుంఛి వచ్చిన నెఫ్రాలజీ వైద్యానికి సంబంధించిన అసిస్టెంట్ సూపర్డెంట్ డాక్టర్ చరణ్ రాజ్ , అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ విజయ్ చందర్, డాక్టర్ నిరంజన్ గణేష్, డాక్టర్ శంకర్ ల బ్రందం వైద్యులు గ్రామంలో సందర్శింఛి మాట్లడారు . గ్రామంలోని రాజాలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని నిమ్స్ వైద్యులు తెలిపారు . 153 మందికి ప్రతి ఇంటి ఇంటికి తిరిగి వారి వివరములను సేకరించారు . అదేవిధంగా వారు తీసుకుంటున్న ఆహార పదార్థాలు, త్రాగే నీరు, ఇతర వివరాలను సేకరించారు . ఈరోజు వైద్య శిబిరంలో 153 మందికి పరీక్షలు చేసి అవసరమున్నవారికి మందులు ఇచ్చారు. గ్రామంలో అంత్యంత తీవ్రతగా కిడ్నీకి సంబంధించిన సమస్యలు లేవని, ఇవి రక రకాలుగా రావడం జరుగుతుందని, సమస్య ఎక్కువ ఉన్నవారికి రిపోర్టులు వచ్చిన తర్వాత నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సలు అందించడం అవగాహన కల్పించడం చేస్తామని తెలిపారు . ఈ వైద్య శిబిరంలో 153 మంది రక్త నమూనాలను సేకరించి టీ హబ్కు పంపించారు . అదేవిధంగా త్రాగే నీరు ఆరు స్థలాలలో సేకరించి వరంగల్ రేబరేటరీకి పంపించడం జరిగిందని, మాల గురుజాల గ్రామంలోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా కిడ్నీకి సంబంధించిన తీవ్రత లేదని భయపడే అవసరం లేదని వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రభుత్వం ద్వారా అన్ని చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ,డాక్టర్ ఏంజెల్లి వైద్యాధికారి, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశ ఆరోగ్య కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, సుమన్, ఎపిడి మా లిస్ట్, వెంకట సాయి, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి, కేటాయించిన టీమ్ మెంబర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటింటికి తిరిగి అవగాహన కార్యక్రమం చేపట్టారు . నిమ్స్ నుంఛి వచ్చిన వైద్య బృందం జిల్లా కలెక్టర్ కు ఈ సమాచారాన్ని అందించారు . ఈ గ్రామంలో వారానికి ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం, రిపోర్టులు వచ్చిన తర్వాత మిగతా చర్యలు చేపట్టడం, తీవ్రతగా ఉన్నవారికి నిమ్స్ పంపించడానికి సౌకర్యాలు కలిగించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు తెలిపారు.

# గ్రూపు-1 పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలి

- ఎన్ .ఎస్. ఎఫ్ ., రాష్ట్ర అధ్యక్షుడునీరటి రామ్ ప్రసాద్ పటేల్



**మంచిర్యాల, ఏప్రిల్ 19 (మనం న్యూస్):** తెలంగాణలో గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని 'నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ .ఎస్. ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ డిమాండ్ చేశారు. శనివారం అయన మాట్లాడుతూ, గ్రూప్ -1 పరీక్ష నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా,నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టి వేయబడ్డాయని అన్నారు, ఈ చర్యతో నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లేదని తేటతెల్లమైందని ఆవేదన వ్యక్తం చేశారు, ఒక్క పరీక్ష కేంద్రంలో పరిక్ష రాసిన అభ్యర్థులు అధిక సంఖ్యలో ఫలితాల్లో మంచి మార్కులు సాధించడం లాంటి విషయాలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయని దుయ్యబట్టారు.గత బిఆరేస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తుందంటూ గగ్గోలు పెట్టి అధికార పీఠం ఎక్కిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అధికారంలోకి వచ్చాక ఇలాంటి తప్పిదలను చేస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తే రానున్న రోజులలో భంగపాటు తప్పదన్నారు . అధికారం ఎవ్వరికి శాశ్వతంగా ఉండదని, మళ్ళీ 5 సంవత్సరాలు పూర్తయ్యాక ప్రజాక్షేత్రంలోనే నిరుద్యోగ యువత బుద్ది చెప్తారని, గతాన్ని ముఖ్యమంత్రి మర్చిపోవద్దని అన్నారు .

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**మంచిర్యాల, ఏప్రిల్ 19 ( మనం న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, అందరిలో స్నేహ పూర్వక బంధం పెరుగుతుందని చెన్నూరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నూకల రమేష్ అన్నారు. కొక్కిరాల రఘుపతి రావు జ్ఞాపకార్థంగా మంచి ర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు యువసేన శ్రీరాంపూర్ ఆద్వర్యంలో శనివారం మంచిర్యాల జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో క్రీడాకారులను పరిచయం చసుకుని ,అభినందలను తెలిపి ఆయన ప్రారంభించారు , ఈ సందర్భంగా మాట్లా డుతూ, గలుపు ఓటములు సహజమని అన్నారు . ఈ కార్యక్రమంలో 21 వార్డు ఇంచార్జీ ధర్ని మధు,మాజీ కౌన్సిలర్లు పుదరీ కుమార్, తెనుగు దేవేందర్, మాజీ ఎంపీటీసీ ఎల్పుల రవీందర్, చిలుకా మల్లేష్ వార్డు ఇంచర్జీలు అట్కపురం సతీష్, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు నరేష్, అంగిడి,రాజేష్,ఉప్పుల్ రమేష్ మారు మల్లన్న నాగార్జున,బండి తిరుపతి ఆర్గనైజర్లు భీమిని రాజేష్, కొండే రజినీ కాంత్, మూట శేఖర్, ప్రదీప్, లచ్చన్న ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు రైతుల ఎదురుచూపులు



**మంచిర్యాల రూరల్, ఏప్రిల్ 19(మనం న్యూస్):** హాజీపూర్ మండలంలోని పడ్తనపల్లి గ్రామ రైతులు పంట పండించి ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు ఎప్పుడు నిర్వహిస్తుందా అని కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూపులు చూడక తప్పడం లేదు. వడ్లు ఆరబోసి ఆ ప్రాంతంలోనే వారు రాత్రి పగలు అని తేడా లేక నివసిస్తున్నారు. అధిక సంఖ్యలో పంట దిగుబడి రావడం వలన వీలైనంత త్వరగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

వాతావరణ పరిస్థితులు ఈ క్షణం ఏ విధంగా మారుతుంది అనేది తెలియక రైతులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు.పడ్తనపల్లి ప్రాంతంలో కోతుల బెడద ఎక్కువ ఉండడం వలన ధాన్యాన్ని నాశనం చేస్తాయని రైతులు లబోదిబోమంటున్నారు. వీలై నంత త్వరగా ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట టకుండా కొనుగోలు చేయాలని రైతులు ఆశిస్తున్నారు.

# ఇప్పటికే రైతు బంధు రాలేదు రుణమాఫీ కాలేదు

- వడగళ్ల వానతో కోరుట్ల నియోజకవర్గంలో వరి పంట నష్టపోయిన రైతులు
- ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**మెట్ పల్లి, ఏప్రిల్ 19 ( మనం న్యూస్):** ఇప్పటికే రైతుబంధు రాలేదు, రుణమాఫీ కాలేదు. శుక్రవారం కురిసిన వడగళ్ళ వానతో వరి పంట నష్టం జరగడంతో రైతు నష్టపోయాడని రైతన్న ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఆయన శనివారం వడగళ్ల వానతో పంట నష్టపోయిన కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి డివిజన్ లోగల ఇబ్రహీంపట్నం మండలంలో ఇబ్రహీంపట్నం,ఎర్దండి, కోజన్ కొత్తూర్,కేశవపూర్ గ్రామాలలో. మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామాల్లో వడగండ్ల వానతో, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలతో పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా విలేఖర్లతో మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నియోజకవర్గంలో వడగండ్ల వానకు తీవ్ర పంట నష్టం జరిగిందని, రైతులు చాలా ఆందోళన చెందుతున్నారని. ఇప్పటికి రైతులకు రైతు భరోసా రాలేదు, రుణమాఫీ కాలేదు కాబట్టి కనీసం నష్ట పరిహారమైన ఇచ్చి రైతన్నను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్కి ఫోన్లు వివరించి, రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్ట వివరాలను సర్వే చేసి వెంటనే ఉన్నతాధికారులకు పంపాలని మండల వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేసారు.

పంటల భీమా హామీ ఇచ్చి, బడ్జెట్ లో నిధులు కేటాయించి పంటల బీమా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు, ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమనన్నారు.రైతులకు రైతుబంధు పడలేదు, రుణమాఫీ కాలేదు పైగా వడగండ్ల వానకు పంట నష్టపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాబట్టి, రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు నష్ట పోకుండ పోరాడుతునని రైతులు దైర్యంగా ఉండాలని వారికీ భరోసానిచ్చారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం



- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, ఏప్రిల్ 19 (మనం న్యూస్):** దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, మహాత్మానగర్, రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్, ఇందిరానగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం ఆ క్రమంలోనే వ్యవసాయ రంగానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. మహిళలు కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు మహిళా సంఘాలకు 50 శాతం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణా బాధ్యతలు అప్పగిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,జిల్లా సహకేంద్ర కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము,రమేశ్, తమ్మనవేణి రమేశ్ యాదవ్,గుంటి భూమయ్య,నగునూరి శ్రీనివాస్, ఎం.రవి, రెడ్డిగాని రాజు, కాత కొమురయ్య, కొమ్ము శ్రీనివాస్, కంది రవీందర్ రెడ్డి, వీణవంక రవి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా



- కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఏప్రిల్ 19 మనం బ్యూరో):** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై శనివారం హుజురాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ధరణిలో సవరణకు, సమస్యల పరి ష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధి కారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు.భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కామారెడ్డి రక్తదాతల సమూహం సేవలు అభినందనీయం

- 53 యూనిట్ల రక్తం సేకరణ

షేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**కామారెడ్డి, ఏప్రిల్ 19 ( మనం ప్రతినిధి ):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా షేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ., తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.నేటి వరకు 2400 పైగా యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు. రక్తదాతలకు ప్రశంస పత్రాలను,పురస్కారాలను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్,యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్,నాయకులు చంద్రకాంత్, సంజీవ రెడ్డి, లక్ష్మీ నారాయణ, రమేష్, నిర్వాహకులు నవీన్, నగేష్, అజిత్, శివకుమార్, ప్రవీణ్, ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నరేష్, రామకృష్ణ, సాయి,జమీల్, వెంకటరమణ లు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలికి పోషకాహారం



**మల్లాపూర్, ఏప్రిల్ 19 (మనం న్యూస్):** మహిళలు ,బాలింతలు, పిల్లలు ఆరోగ్యకరమైన జీవన శైలికి పోషకాహారం చాలా ఉపయోగకరమైనదని అంగన్వాడి మండల అధ్యక్షురాలు అల్లాడి శ్యామల అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొగిలిపేట గ్రామంలో అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో శనివారం పోషకాహారం ప్రాముఖ్యత చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గర్భిణి స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బరువు తక్కువ పిల్లలకు బాలామృతం ప్లస్సు గురించి తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. బాలామృతం ప్లస్ కొలతలు వివరించి పేరైటీ తోటల ప్రాముఖ్యత పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ఎక్కువ మోతాదులో తీసుకోవాలని గర్బిని బాలింతలకు అంగన్వాడి అంగన్వాడి ఉపాధ్యాయురాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మదీనా, రజిత ,పుష్ప ,ఆశ కార్యకర్తలు లలిత, ప్రేమలత, విజయలక్ష్మి, నవ్య మహిళలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నగర నూతనకమిటీఎన్నిక



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19 (మనం న్యూస్):** సిపిఐ కరీం నగర్ నగర 11వ మహాసభలో నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు.సిపిఐ నగర కార్యదర్శిగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శులుగా పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, కోశాధికారిగా బీర్ల పద్మలతో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులు 29 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికై కార్యదర్శి సిపిఐ పార్టీని వాడవాడనా బలో పేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ జెండా మున్సిపల్ పై ఎగిరే విధంగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఎన్నికకు సహకరించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు.

# టెట్ అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ యాప్ ఆవిష్కరణ




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19 (మనం న్యూస్ ):** కరీంనగర్ లో డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తెలంగాణలో టెట్ పరీక్ష కోసం స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీ చే రూపొందించిన ఆన్లైన్ క్లాసెస్ కు సంబంధించిన విన్నర్స్ ఆన్లైన్ ఆప్ ను టెట్ అభ్యర్థుల కోసం ఉచితంగా ప్రారంభించారు. ఈ విన్నర్స్ ఆన్లైన్ ఆప్ రాష్ట్రస్థాయిలో టీచింగ్ చేసే నిపుణుల చేత క్లాసులు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో 33 జిలా ల్లో గల టెట్ అభ్యర్థులు ఈ ఆప్ ద్వారా 80 లక్షల విలువ చేసే క్లాసులు ఉచితంగా విని సద్వి నియోగ పరచుకోవాలని అదేవిధంగా అభ్య ర్థుల సందేహా లకు సబ్జెక్టు నిపుణులు ఆన్లైన్లో అందుబాటులో ఉంటారని తెలియజేశారు.ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని ఎన్నిసార్లయినా, ఎక్కడినుండయినా క్లాసులువినొచ్చని తెలిపారు .తాను ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతానని, నిరుద్యోగులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీం ప్రసన్న హరికృష్ణ సభ్యులు , టెట్ అభ్యర్థులు ఎమీడియా మిత్రులు పాల్గొన్నారు.

# యాసంగి పంట కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం
- ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాలు,తరుగు పేరిట ఎటువంటి కోతలు విధించొద్దు
- సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ రెడ్డి



**మహబూబ్ నగర్, 19ఏప్రిల్, (మనం బ్యూరో):** యాసంగి పంట కొనుగోలు రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా,త్రాగు నీటి సరఫరా ధాన్యం కొనుగోలు, పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తో కలిసి గండీడ్ నేషనల్ హైవే క్యాంపు కార్యాలయం నుండి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. దాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు.

మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర గ్రామీణభివృద్ధి శాఖా మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ త్రాగు నీరు సరఫరా లో సమస్య లేకుండా వచ్చే 45 రోజుల పాటు ఇరిగేషన్,మిషన్ భగీరథ అధికారులు సమన్వయం తో పని చేయాలని అన్నారు.త్రాగు నీరు సరఫరా నిర్వహణ కు నియోజకవర్గానికి కోటి రూ.లు మంజూరు చేసినట్లు తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీ లు,మండల కేంద్రాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించి అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పా లిన్ లు, ప్యాడి క్లీనర్ లు ఏర్పాటు చేయాలని,తేమ యంత్రాలు పని చేయకుంటే వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు.అకాల వర్షాల వలన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వాతావరణ పరిస్థితుల ను కొనుగోలు కేంద్రాల వారికి ఎప్పటి కప్పుడు సమాచారం అందించాలని అన్నారు. ఐ.కె.పి.,పి. ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులు తనిఖీ చేసి సజావుగా కొనుగోళ్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు .

వీడియో కాన్ఫరెన్సో జిల్లా పౌర సరఫరాల శాఖ డి.ఎం.రవి నాయక్,డి.అర్.డి. ఓ నర్సింహులు,జిల్లా సహకార శాఖ అధికారి శంకరా చారి,అర్.డి. ఓ నవీన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతులకు సత్వర న్యాయం



- భూభారతితో భూ రికార్డులు పటిష్టం
- నూతన భూభారతి చట్టాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, ఏప్రిల్ 19(మనం ప్రతినిధి):** పుల్కల్ మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక భూభారతి 2025 చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భూభారతిపై రెవెన్యూ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నూతన భూ చట్టానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూభారతి రైతుల భూ సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడ తాయన్నారు. భూభారతి చట్టాన్ని ఇతర రాష్ట్రాల, రెవెన్యూ చట్టాలను పరిశీలించి దాదాపు రెండు సంవత్సరాలుగా చాలామంది మేధావులు, రైతులు, రైతు సంఘాల నాయకులను సంప్రదించిన అనంతరం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారన్నారు. భూభారతిలో చాలా సులభతరంగా రైతు సమస్యల్ని

పరిష్కరించవచ్చున్నారు. రికార్డులో పేరు మార్పు, నూతన పౌతి లాంటివి 30 రోజుల్లో పరిష్కారం అవుతాయన్నారు. భూ రికార్డుల్లో పేరు మార్చడం కోసం నూతన నోటీసు విధానం అమలులో ఉందన్నారు. గత భూ చట్టాల్లో ఈ నోటీసు విధానం లేదని గుర్తు చేశారు. రైతుకు ఏదైనా భూ సమస్య వచ్చినప్పుడు స్థానిక తహసిల్దార్ ద్వారా పరిష్కరించవచ్చని, తాహసిల్దార్ సమాధానానికి తృప్తి చెందని రైతు, ఆర్డిఓ ద్వారా పరిష్కరించవచ్చు అన్నారు. ఒకవేళ ఆర్డీవో ద్వారా పరిష్కారం కాని యెడల కలెక్టర్ కు సమస్య విన్నవించవచ్చని, కలెక్టర్ ద్వారా కూడా కాని యెడల రైతు ల్యాండ్ ట్రిబ్యునల్ లో పరిష్కారం దొరికేలా ఈ చట్టంలో అవకాశాలున్నాయన్నారు. రైతుకు భూ సమస్యలను రెవెన్యూ కోర్టు ద్వారానే పరిష్కారం అయ్యేలా ఈ చట్టం లో ఉందన్నారు. రైతు సమస్యకు ఒక నెల నుంచి రెండు నెలల లోపల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులకు భూభారతి చట్టంపై ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేయాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. అనంతరం పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిని, స్టోర్ రూమ్ పరిశీలించారు. మెనూ అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా మెనూ అమలు చేయాలని కస్తూరిబా పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, రైతు సంఘం నాయకులు, రైతులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్



**నిజామాబాద్, ఏప్రిల్ 19(మనంప్రతినిధి):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతంనగర్ లో సన్న బియ్యం లబ్ధిదారుడైన దళిత వర్గానికి చెందిన లింబాద్రి, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ శనివారం సన్న బియ్యంతో వండిన అన్నంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుడిని, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పేద, సామాన్య ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ప్రతీ నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తుండడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంతో నిరు పేదల్లో ఎంతో సంతోషం వ్యక్తం అవుతోందని అన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు లింబాద్రి, అతని కుటుంబంతో కలిసి సహపంక్తి భోజనం చేయడం తనకు ఎంతో సంతృప్తి కలిగించిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ చేయాలని సాహసోపేత నిర్ణయం తీసుకుని విజయవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఈ సందర్భంగా మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ అభినందనలు ప్రకటిస్తూ. హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చంద్రశేఖర్ కాలనీలోని 31వ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి నిర్మల, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పౌర సరఫరాల శాఖ డీ.టీ నిఖిల్, రేషన్ డీలర్ గంగామణి, డివిజన్ ఇంచార్జ్ షాకిర్, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ కోసమే వాటర్ షెడ్ పథకాలు

- వాటర్ షెడ్ పథకాలతో ఎనిమిది గ్రామాల స్వరూపాలు మారుతాయి
- పది కోట్ల 58 లక్షలతో కోహిర్ మండలంలోని పీచర్యాగడ్ వాటర్ షెడ్ పథకం
- స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.58 కోట్ల రూపాయల చెక్కుల పంపిణీ
- మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి, ఏప్రిల్ 19(మనం ప్రతినిధి):** నీరు లేనిది మానవ మనుగడ లేదని మానవ మునగడకు అవసరమైన నీటి సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం కోహిర్ మండలం పీచెర్యాగడ్ గ్రామంలో ప్రధానమంత్రి కృషి పించాయి యోజన 2.0 పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్షెడ్ కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల, జీవనోపాదుల పెంపుదల కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1 కోట్ల 56 లక్షల రూపాయల రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. పంచభూతాలలో భాగమైన మీరు భూమి సంరక్షించడం కోసం వాటర్ షర్ట్ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. వర్షపు నీటిని ఎక్కడికి అక్కడ భూమిలోకి ఇంకెలా కందకాలు చిన్న చిన్న చెక్ డ్యాములు నిర్మించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం వ్యవసాయ, వ్యవసాయ వ్యవసాయేతర రంగాల అభివృద్ధి కోసం వాటర్షెడ్ నిధులను కేటాయించి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు కోటి 56 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే ఆ ఇంటి రూపురేఖలే మారుతాయి అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం, ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగు అన్న నినాదంతో ముందుకెళుతుందన్నారు. జిల్లాలో మహిళా విద్య అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రభుత్వం కమిట్మెంట్తో పనిచేస్తున్నదన్నారు.ఈ వాటర్షెడ్ను ఉపయోగించుకొని రానున్న ఐదు సంవత్సరాల్లో పీచేర్యాగడ్ తో పాటు పరిసర గ్రామాల రూపురేఖలు మారుతాయి అన్నారు. వాటర్షెడ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం రంగులు వేయడం సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ఇలాంటి పనులు చేపట్టాలని విద్యార్థులు కోరగా మంత్రిస్తా అనుకూలంగా స్పందించారు. త్వరలోనే ప్రభుత్వం ద్వారా ఆయా అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నట్లు విద్యార్థులకు మంత్రి సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో కోహిర్ మండలంలోని గొట్టికర్ పల్లిలో వాటర్షెడ్ పథకం చేపట్టినట్లు,ఈ పథకం ద్వారా ఆ గ్రామంతో పాటు 8 గ్రామాల రూప రేఖలే మారిపోయాయి అన్నారు. వాటర్ షెడ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు జరగడంతో పాటు గ్రామాలలోని రైతులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి స్వయం ఉపాధి పథకాలు కూడా లభిస్తాయని, వాటర్షెడ్ పథకాలతో ఈ ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆర్ డి ఓ రాంరెడ్డి, కోహిర్ తహసీల్దార్ బాలశంకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ

- కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి




**సంగారెడ్డి, ఏప్రిల్ 19 (మనంప్రతినిధి):** పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి సంబంధిత శాఖల మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల గురించి కలెక్టర్ ,మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో మొత్తం 218 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదనీ అందులో ఐకేపీ107, పీఏసీఎస్88, డీసీఎంఎస్21, ఎఫ్‌పీవో02 కేంద్రాలో ప్రస్తుత సీజన్ లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 95,687 ఎకరాలలో రైతులు వరి ధాన్యం పంట పండించచారనీ ఇందులో దొడ్డు రకం ధాన్యం 88,033 ఎకరాలలో మరియు సన్న రకం ధాన్యం 7654 ఎకరాలలో పండించారని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో వరి ధాన్యం దిగుబడి అంచనా:2,07,456 మెట్రిక్ టన్నులు (దొడ్డు ధాన్యం:1,93,677 మెట్రిక్ టన్నులు, సన్న ధాన్యం:13,779 మెట్రిక్ టన్నులు),1,52,000 ఝుట దొడ్డు ధాన్యం మరియు 2,000 ఝుట సన్న ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా కొనుగోలు చేయవచ్చు అని అంచనా వివరాలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనం తరం పుల్కల్ మండల తహసిల్దార్ కార్యాల యంలో పలు రెవెన్యూ రికార్డు లు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, ఆర్డిఓ పాండు, జిల్లా వ్యవ సాయ అధికారి శివకుమార్,పుల్కల్ తహసిల్దార్ పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహనా సదస్సు




**కామారెడ్డి, ఏప్రిల్ 19 ( మనం ప్రతినిధి):** భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శనివారం మీసాన్ పల్లి ఎల్లారెడ్డి, నాగిరెడ్డి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే సర్దుకు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు.ఆర్డీఓ మన్నే ప్రభాకర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టాన్ని సరళీకృతం చేయడం జరిగిందని, ఈ చట్టం గురించి ప్రజలకు, రైతులకు తెలిసే విధంగా ప్రతీ మండలంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత, ఆయా తహసీల్దార్లు, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ భారతితో సమస్యలు పరిష్కారం




**చిన్నకోడూరు, ఏప్రిల్ 19(మనం న్యూస్):** భూ సమస్యల పరిష్కారం దిశగా ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శనివారం చిన్నకోడూరు రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.భూ భారతి చట్టంతో తహశీల్దార్ వద్ద మ్యూటేష్న అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేస్తే నోటీసులు ఇచ్చి విచారించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. కొత్త చట్టంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ సదానందం, డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య. తహశీల్దార్ హరి కిరణ్, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి

- జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి భాస్కర్ రెడ్డి



**మిరుదొడ్డి, ఏప్రిల్ 19, (మనం న్యూస్):** ఆయిల్ ఫామ్ పంటల సాగుతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు వేసిన ఆయిల్ ఫామ్ పంటలను వ్యవసాయ అధికారి మల్లేశంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటలు కోత దశకు రావడం జరిగిందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకునే రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలతోపాటు మొక్కలను కూడా ప్రభుత్వమే అందజేస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసినప్పటికీ అంతర పంటలు వేసుకొని రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో మార్కెటింగ్ సదుపాయం ప్రభుత్వమే కల్పిస్తుందని, దీనికి గాను మిరుదొడ్డి మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ గెలలను ఫ్యాక్టరీకి సరఫరా చేసిన మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. మిరుదొడ్డి మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 267 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటను రైతులు సాగు చేయడం జరిగిందని వెల్లడించారు. ఆయన వెంట ఉద్యానవన అధికారి రమేష్ తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 500 రూపాయల బోనస్ తో పెరిగిన సన్న బియ్యం సాగు
- సన్న బియ్యం పంపిణీతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ కు అడ్డుకట్ట
- సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, ఏప్రిల్ 19(మనం బ్యూరో): దేశంలో పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పోలీసు కమీషనర్ సునీల్ దత్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ, జెడ్పీ సిఇఓ దీక్షా రైనాతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్ లో 10 రూపాయలకు అమ్ముకొని, కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదని తెలిపారని, ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటాల్ సన్న ధాన్యంపై మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ చెల్లించి రైతుల నుంచి కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో దిగుబడి అధికంగా వస్తుందని రైతులంతా దొడ్డు బియ్యం మాత్రమే సాగు చేసేవారని, నేడు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కారణంగా 20 శాతం ఉన్న సన్న వడ్ల సాగు ఇప్పుడు 80 శాతం వరకు పండిస్తున్నారని అన్నారు. పేదలు కూడా ధనవంతులు లాగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, సన్న బియ్యం పంపిణితో రీసైక్లింగ్ కు అడ్డుకట్ట వేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ అర్హులకు మాత్రమే అందాలని ఎక్కడా పక్క దారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని పేదలు సక్రమంగా వాడుకోవాలని మంత్రి కోరారు. అంతకుముందు రఘునాథపాలెం మండలం బూడిదంపాడు -పుటాని తండా జెడ్పి రోడ్డు నుంచి వాంకుడో త్ తండా రోడ్డు వరకు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి రోడ్డు నిర్మాణం, బూడిదంపాడు ఎస్సీ కాలనీ నందు 80 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, ఆర్ అండ్ బి రోడ్డు నుండి బూడిదంపాడు గ్రామం వరకు రూ. 150 లక్షల అంచనాలతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హన్మంతరావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి



- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- మంచుకొండ లో రైతు బజార్ నిర్మాణానికి,
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు సదుపాయ పనులకు మంత్రి శంకుస్థాపన

రఘునాథపాలెం, ఏప్రిల్ 19(మనం న్యూస్): రఘునాథపాలెం మండలంలో కూరగాయలు పండించుకునే రైతులకు లాభం చేకూర్చేలా మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద నిర్మిస్తున్న రైతు బజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని, కార్పోరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించుకుని అమ్ముకుంటున్నారని, వారికోసం చిన్న రైతు బజార్ ఏర్పాటు చేస్తే రైతులకు, వినియోగదారులకు లాభం జరుగుతుందని అన్నారు. 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేస్తారని వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. మండలంలో వేరే ప్రాంతాలలో పండించే రైతులు కూడా అవసరమైతే కూరగాయలు చెడిపోకుండా, ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం నుండి తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్ కు వచ్చి కొనుక్కునేలా పేరు తెచ్చుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అదనపు సదుపాయ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ హన్మంతరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన మంత్రి తుమ్మల



దమ్మపేట, ఏప్రిల్ 19(మనం న్యూస్): శనివారం మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామం లో ఉన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో ఫోన్ లో మాట్లాడారు. స్వగ్రామం లో ఉన్న మంత్రి తుమ్మల కు రైతులు పలు సమస్యలను తెలుపగా వెంటనే మంత్రి తుమ్మల ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడారు..రైతులకు రావాల్సిన బోనస్ విషయం లో మిల్లర్లు కొంత మంది దళారులతో కుమ్మక్కు అయి రైతులకు నష్టం జరిగే విధంగా చేస్తున్నారు అని మంత్రి తుమ్మల ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలిపారు. ఈ విషయం పై తగు చర్యలు తీసుకోవాలి అని మంత్రి తుమ్మల కోరారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు అని అలాంటి సంఘటనలు గుర్తించి రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి తుమ్మల చెప్పిన పలు సమస్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

# నేడు డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

## రూ.7233 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మధిర, ఏప్రిల్ 19(మనం న్యూస్): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆది, సోమవారాల్లో ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఆదివారం మధిర మండలంలోని పలు గ్రామాల్లో రూ.7233 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. సోమవారం నాడు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో మధిర పట్టణంలో నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆదివారం హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా మధిర మండలం సిరిపురం గ్రామానికి చేరుకుంటారు. సిరిపురం గ్రామంలో జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికిన అనంతరం 471 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యాం పనులకు శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా గ్రామంలో 500 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. 1137.21 లక్షల రూపాయలతో ఐటిఐ కళాశాల భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన తరువాత స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఆ తర్వాత సిరిపురం గ్రామం నుంచి మహాదేవపురం



గ్రామానికి చేరుకుని వైరా రివర్ పై మహాదేవపురం వద్ద 1213.95 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడి నుంచి రాయపట్నం గ్రామానికి చేరుకుంటారు. వైరా నది కుడి కాలువపై రాయపట్నం గ్రామం వద్ద 1906 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుని భోజన విరామం అనంతరం అంబారుపేట గ్రామానికి చేరుకుంటారు. అంబారుపేట గ్రామంలో మధిర నుంచి ములుగుమాడు వయా నిదానపురం గ్రామం వరకు 2000 లక్షల రూపాయలతో విస్తరిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఏరియా బ్లాక్ కమిటీ నాయకులతో సమావేశం అవుతారు.

### 21న మెగా జాబ్ మేళా

మధిర నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా జరగనున్న మెగా జాబ్ మేళా జరుగనుంది. 5000 మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించి నిరుద్యోగులతో ఇంట్రాక్షన్ అవుతారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి సుమారు 80 కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. ఆయా కంపెనీలు ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాయి.

# స్పీడ్ స్కేటింగ్ స్పోర్ట్స్ విభాగంలో జాతీయ స్థాయికి గిరిజన బిడ్డ ఎంపిక



దమ్మపేట, ఏప్రిల్ 19:(మనంన్యూస్) అంకంపాలెం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన బిడ్డ, మాజీ.జెడ్పీటీసీ కోండ్రు శ్రీరాములు ముని మనవరాలు జెజ్జర తేజస్వి ఇటీవలే చెన్నై లో జరిగిన కేంద్రీయ విద్యాలయ చెన్నై రీజినల్ స్పోర్ట్స్ మీట్ 2025 లో స్పీడ్ స్కేటింగ్ స్పోరట్స్ సబ్ జూనియర్ విభాగంలో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి మూడు పతకాలు సాధించడం జరిగింది. దానిలో మొదటిది వన్ ల్యాప్ రోడ్ లో స్వర్ణ పథకం, రెండవది, రెండు వేల మీటర్ల విభాగంలో రజతం, మూడవది, వెయ్యి మీటర్ల విభాగంలో రజత పథకాలను సాధించి, నేషనల్ లెవెల్ కాంపిటీషన్ కు అర్హత సాధించింది. స్కేటింగ్ స్పోర్ట్స్ విభాగంలో పాల్గొని మూడు పతకాలు సాధించిన విషయం తెలుసుకొని తేజస్వినీకి,వారి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. నేషనల్ లెవెల్ లో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి మరెన్నో పతకాలు సాధించాలని ఆశీస్సులు అందచేశారు. తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు గ్రామస్తులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి, నేషనల్ లెవెల్ లో కూడా పాల్గొని పతకాలు సాధించాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట



- లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి

ఖమ్మం, ఏప్రిల్ 19(మనం న్యూస్): సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. 101మంది లబ్దిదారులకు సుమారు రూ. 35లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమా లు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

గోవిందరావుపేట, ఏప్రిల్ 19 (మనంన్యూస్): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శనివారం ములుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణం లో, గోవిందరావు పేట మండలం కేంద్రం లోని రైతు వైదిక లో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే



రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు.భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, తహసీల్దార్లు విజయ భాస్కర్, సృజన్ కుమార్, ఎం పి డి ఓ లు రామక్రిష్ణ, జవహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వెదురు సాగు పై అవగాహన కల్పించాలి

- సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత



భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19 (మనంప్రతినిధి): జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పించి, వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సీఈవోలు, జిల్లా సమాఖ్య సభ్యులు మరియు ఏపీఎం లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను డైరెక్టర్ రజిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పీసీల ద్వారా ఇప్పటివరకు సుమారు ఒక కోటి రూపాయల టర్నోవర్ చేశారని ఇంకా టర్నోవర్ పెంచాలని అధికారులకు సూచించారు. గుండాల ములకలపల్లి మరియు చండ్రుగొండ మండలంలో వెదురు రైతులకు గుర్తింపు మరియు ఆన్లైన్ నందు డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మునగ సాగు మరియు మునగాకుల సేకరణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎఫ్ పి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలి

- భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ రాజేశ్వరి
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- మంగాపురం తాండ, నేలకొండపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



నేలకొండపలి,ఏప్రిల్ 19(మనం న్యూస్): భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. శనివారం నేలకొండపల్లి మండలం మంగాపురం తాండ, నేలకొండపల్లి గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ ఇంచార్జ్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ అధికారిణి అన్నారు. మంగాపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 223, నేలకొండపల్లి గ్రామానికి సంబంధించి 52 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ యాదిలో...

- అమ్మ స్మృతి వనం లో పండిన మూడు వేల మామిడి కాయలు ఉచిత పంపిణీ..
- అమ్మ-నాన్న చారిటబుల్ ట్రస్ట్ తరుపున పలు సేవలు చేస్తున్న గంజి శ్రీనివాస్ రెడ్డి



ఇనుగుర్తి, ఏప్రిల్ 19(మనం న్యూస్ ): అమ్మ స్మృతి వనం లో పండిన మూడు వేల మామిడి కాయలను శనివారం రోజు అమ్మ-నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గంజి శ్రీనివాస్ రెడ్డి తన తల్లి ఉపేంద్రమ్మ గత ఐదు సంవత్సరాల క్రితం స్వర్గీయులైనందున ఆమెను దహన సంస్కరణలు చేసిన వ్యవసాయ క్షేత్రం లోనే కొంత స్థలం లో మామిడి మొక్కలు నాటి స్మృతి వనం లా మార్చారు. కాగా ఈ వనం లో నుండి వచ్చే మామిడి కాయలను గత సంవత్సరం నుండి ఉపేంద్రమ్మ తో బ్రతికి ఉన్న సమయంలో కలిసి వ్యవసాయ పనుల్లో సహాయం చేసిన వారికి, గ్రామ ప్రజలకు దాదాపు మూడు వేల మామిడి కాయలను ఉచిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ-నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మనం బ్రతకడమే కాదు మన తోటి వారి బాగోగులు చూడాలని అమ్మ ఎల్లప్పుడు మాతో చెప్పేవారని ఆమె ఆశయం కోసం మే నా వంతు సహాయాలు చేస్తున్నామని తెలియబర్చారు.

# హజ్ యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు

- **ఆంధ్ర ప్రదేశ్ ఎన్ఎండి మంత్రి ఎండి ఫారుక్ సమీక్ష**



**నిజామాబాద్, ఏప్రిల్ 19( మనంప్రతినిధి):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల నుండి హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక సదుపాయాలు మరియు క్యాంప్ ఏర్పాటు పై తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏపీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్. సంయుక్త హజ్ సమీక్ష నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నుండి 1,200 మందితో సహా మొత్తం 12,000 మంది యాత్రికులకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల హజ్ కమిటీల అధికారుల మధ్య సంయుక్త సమన్వయ సమావేశం ఈరోజు సెక్రటేరియట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది.హజ్-2025 తీర్థయాత్ర కోసం జరుగుతున్న విస్తృత ఏర్పాట్లను సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభ్యర్థన మేరకు నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అధ్యక్షత వహించగా, ఏపీ నుంచి వచ్చిన ప్రతినిధుల బృందానికి నాయకత్వం వహించిన ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి.ఫరూక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్తో సహా హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ ద్వారా బయలుదేరే యాత్రికులందరికీ తెలంగాణ ప్రభుత్వం స గౌరవంగా ఆతిథ్యం ఇస్తుందని చెప్పారు.ప్రతి యాత్రికుడిని గౌరవంగా ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని, వారి సౌకర్యాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఆయన తెలియజేశారు. 'హజ్-2025 యాత్రికులందరికీ సాఫీగా మరియు ఆధ్యాత్మికంగా సంతృప్తికరమైన అనుభవంగా తమ జీవితంలో మిగిలిపోవడానికి తెలంగాణ హజ్ కమిటీ పూర్తిగా సిద్ధంగా ఉంది' అని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఎం డి రూక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందించిన ఆతిథ్యానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు మరియు ఆంధ్రప్రదేశ్ పరిపాలన నుండి పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు..ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ నుంచి దాదాపు 1,200 మంది యాత్రికులు హైదరాబాద్ నుంచి హజ్ యాత్రకు బయలుదేరుతారని, తెలంగాణ హజ్ కమిటీతో ప్రభుత్వం సమన్వయంతో ఏపీ యాత్రికుల అన్ని అవసరాలు పూర్తిగా తీర్చేలా చూస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యాత్రికులకు అందించబడుతున్న మద్దతుకు మేము కృతజ్ఞతలు మరియు ఐక్యత మరియు సేవా స్ఫూర్తితో కలిసి పనిచేయడానికి మా ప్రభుత్వం కూడా సిద్ధమే వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారుల జాబితా ప్రకారం, 17 రాష్ట్రాల నుండి మొత్తం 12,000 మంది యాత్రికులు హజ్ కోసం బయలుదేరుతారు. .హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి ఏప్రిల్ 29 నుంచి మొత్తం 31 విమానాలు బయలుదేరాల్సి ఉంది. వీటిలో 7 విమానాలు మదీనాకు వెళ్తుండగా, 24 జెడ్డాలో ల్యాండ్ అవుతాయి. హైదరాబాద్లోని హజ్ హౌస్లో బోర్డింగ్, బస, రవాణా, లగేజీ నిర్వహణ, ఆహారం, వైద్య సహాయం మరియు ఇతర సేవలతో సహా అన్ని గ్రౌండ్ ఏర్పాట్లను తెలంగాణ హజ్ కమిటీ నిర్వహిస్తుంది.తెలంగాణ రాష్ట్ర అధికారులు వివరణ ఇస్తూ మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ (తెలంగాణ) యాస్మిన్ బాషా ప్రతినిధులకు స్వాగతం పలికారు.తెలంగాణ హజ్ కమిటీ ప్లాన్ చేస్తున్న ఏర్పాట్లపై వివరణాత్మక ప్రదర్శనను అందించారు. రెండు రాష్ట్రాలకు చెందిన యాత్రికుల కోసం ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి సమన్వయం, వసతి మరియు రవాణాలో జరుగుతున్న మెరుగుదలలను ఆమె వివరించారు.ప్రభుత్వ కార్యదర్శి (మైనారిటీ సంక్షేమ శాఖ, ఏపీ) సిహెచ్. శ్రీధర్ వారి యాత్రికులకు మద్దతు ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ అధికారుల నుండి పూర్తి సహాయాన్ని మరియు చురుకుగా పాల్గొంటారని హామీ ఇచ్చారు. నిష్క్రమణ దశ అంతా తెలంగాణ అధికారులతో ఏపీ నుండి ఒక ప్రత్యేక బృందం సన్నిహిత సమన్వయంతో ఉంటుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియాబానీ, ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ ఎస్కే హసన్ బాషా, ఏపీ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.ఎండీ గౌస్ పీర్, తెలంగాణ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సజ్జాద్ అలీ, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, రాష్ట్ర అధ్యక్షుడు ఫహీం .ఎండీ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**గంగాధర, ఏప్రిల్ 19, (మనం న్యూస్):** ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యము విక్రయించి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ముప్పిడిపల్లి, కోట్ల నరసింహులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గం లోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో సమస్యలు ఏర్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తప్ప, తాలు లేకుండా రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానకు 12 కుటుంబాల నిత్యావసర
# సరుకులు కొట్టుకుపోయిన వైనం



- **పరామర్శించి, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ**
- **మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 19 (మనం న్యూస్):** మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం కురిసిన వడగళ్ల వానకు. ఇండ్లు దెబ్బతిని ఇంటిలోనే నిత్యవసర వస్తువులు వరదల్లో కొట్టుకుపోవడంతో. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాలను శనివారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు ఎర్ధండి గ్రామంలో ఒక్క సారిగా వచ్చిన జడవానకు. వడ్డెర కాలనీలో గుడిసెలలో ఉండే 12కుటుంబాలు నిత్యవసర వస్తువులతో సహా మొత్తం కొట్టుకుపోయాయి అన్నాడు. ఇండ్లు దెబ్బతిని ఇళ్లపై కప్పులు ఎగిరిపోయాయని తెలిపారు.

ఆర్డీవో, ఎమ్మార్వో, ఎఈలతో ఫోన్లో మాట్లాడి అ కుటుంబ లకు. కరెంట్, పోల్స్ వేయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఆయన వెంట రైతులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్, మెట్ పల్లి ఎఎంసీ డైరెక్టర్ సంగు గంగాధర్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, జిల్లా యూత్ కాంగ్రెస్ యూత్ మీడియా కోఆర్డి నేటర్ కూన రాకేష్, బెల్లల రమేష్, రెబ్బాస్ మల్లేష్,నీరేటి రవి,బైండ్ల శ్రీకాంత్, పరుశరామ్, వెంకటేష్,కనుక దినేష్,కోరే రాజ్ కుమార్,నల్లపోతురాజు శ్రీకాంత్ తదితరులున్నారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలుకు చర్యలు

- **రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**వరంగల్, ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి):** ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు.వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు.భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు.మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శంకర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే సంక్షేమం

- **పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక**

**వెల్గటూర్, ఏప్రిల్ 19(మనం న్యూస్):** ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు



ఏలేటి చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రాగా ప్రభుత్వ విప్ అడ్లూరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో చేరేలా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,మద్దుల గోపాల్ రెడ్డి,గూడ రాంరెడ్డి,యూత్ అధ్యక్షులు పుదారి రమేష్, సోమిశెట్టి రమేష్, గాండ్ల చంద్రమౌళి, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, మ్యాకల సంతోష్ కుమార్, సంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో హత్యకు గురైన కార్మికులకు అండగా సీఎం

- **మృతదేహాలను స్వగ్రామానికి రప్పించేలా కృషి చేసిన గల్ఫ్ సలహా కమిటీ చైర్మన్, టిజేయండిసి చైర్మన్‌లు**



**ఆర్మూర్, ఏప్రిల్ 19(మనంన్యూస్):** దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారని గల్ఫ్ సలహా కమిటీ చైర్మన్, టి జే యం డి సి చైర్మన్ లు సూచించారు. దుబాయ్ నుండి మృతదేహాలను స్వగ్రామాలకు రప్పించేలా కృషి చేసిన గల్ఫ్ సలహా కమిటీ చైర్మన్, టీజీఎండిసి చైర్మన్ లు మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఎంతో బాసటగా నిలిచారు దుబాయ్ లో మృతి చెందిన తెలంగాణ గల్ఫ్ కార్మిక కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటాం,తెలంగాణ రాష్ట్రానికి చెందిన నిర్మల్ జిల్లా సోన్ మండలానికి అష్టపు ప్రేమ్ సాగర్, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలానికి చెందిన స్వర్గం శ్రీనివాసులు బతుకు దేరువు, కుటుంబ పోషణ నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్ కి కార్మికులుగా పనిచేసేందుకు వెళ్లారు. దుబాయిలో బేకరీలో పనిచేస్తుండగా అక్కడ హత్యకు గురయ్యారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఇద్దరు కార్మికులు దుబాయ్ లో హత్యకు గురైన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన సందర్భంగా తెలుసుకుని, దుబాయ్ లో మృతి చెందిన తెలంగాణ కార్మికుల మృతదేహాలను తెలంగాణ రాష్ట్రంలోని వారి వారి బాధిత కుటుంబాల కు చేరేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వైజర్ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్, మంద భీమ్ రెడ్డి, టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా దుబాయ్ లో మృతి చెందిన కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుబాయ్ లో మృతి చెందిన తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ కార్మికులను విదేశీ, స్వదేశీరాయబారి కార్యాలయం అధికారులతో చర్చించి మృతదేహాలను ప్రత్యేక ఏర్పాట్లు హైదరాబాద్ కు తీసుకువచ్చేలా, తెలంగాణ గల్ఫ్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ మంద భీమ్ రెడ్డి, టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ లు కృషి చేశారు. ఎయిర్పోర్ట్లో తెలంగాణ రాష్ట్ర అంబులెన్స్ లో మృతదేహాలను అమర్చి, మృతదేహాల పేటికలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదే గల్ఫ్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ లు వినోద్ కుమార్ మంద భీమ్ రెడ్డి, టీజీఎండిసి రాష్ట్ర చైర్మన్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయని, గల్ఫ్ బాధితుల కోసం మృతిచెందిన కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా అమలు చేసిన ఘనత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారన్నారు. జపాన్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నప్పటికీ, గల్ఫ్ మృతులకు చెందిన వారి పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని, గల్ఫ్ దేశమైన దుబాయిలో హత్యకుగురైన కుటుంబ సభ్యులు, ఎంత దీనస్థితిలో ఉన్నాయో, వారి కుటుంబాలు ఎంత ఆవేదన చెందుతున్నాయో, ఇలా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని వారన్నారు. దుబాయ్ లో హత్యకు గురైన కుటుంబాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందిస్తామని, అంతేకాకుండా కుటుంబంలో ఒకరికి రిసోర్స్ ఉద్యోగం కల్పిస్తామని, తెలియజేశారని ఆయన ఆదేశాల మేరకు దుబాయిలో హత్యకు గురైన బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు తెలియజేశారు.

అంది కాకుండా దుబాయ్ లో హత్యకు గురైన సంఘటనపై దుబాయ్ ప్రభుత్వం, పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రత్యేకతలు తీసుకొని దుబాయిలో హత్యకు గురైన జగిత్యాల జిల్లా ధర్మపురి మండలానికి చెందిన స్వర్గం శ్రీనివాస్, నిర్మల్ జిల్లా సోన్ మండలం కు చెందిన అష్టం ప్రేమ్ సాగర్ మృతదేహాలను గల్ఫ్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్,మంద భీమ్ రెడ్డి, టీజీఎండిసి చైర్మన్ సీఎం ఆదేశాల గ్రామాలకు చేర్చడంతో, సోన్ ధర్మపురి ఆయా మండలాల ప్రజలు సీఎం రేవంత్ రెడ్డికి, కృషిచేసిన గల్ఫ్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్, మంద భీమ్ రెడ్డి, ప్రత్యేక తర్వాత తీసుకొని కృషిచేసిన టీజీఎండిసి రాష్ట్ర చైర్మన్ బాల్కొండమాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

**కామారెడ్డి, ఏప్రిల్ 19 ( మనం ప్రతినిధి ):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే, త్రాగునీటి సమస్యలు వంటి అంశాలపై ఎల్లారెడ్డి



మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా నిరుపేదలకు ఇండ్లకు సిఫారసు చేయాలని సూచించారు. అనర్హులకు ఎట్టి పరిస్థితులలో మంజూరు చేయరాదని అన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ముందుకు రావాలని తెలిపారు.ప్రతీ కుటుంబానికి ఒక ఇళ్లు మాత్రమే మంజూరు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ/వార్డు సభలో లబ్ధిదారుల పేర్లు ఆమోదం పొందాలని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి స్వయం సహాయక గ్రూప్ నుండి ఒక లక్ష రూపాయలు రుణంగా మంజూరు చేయాలని తెలిపారు. రేషన్ కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని, జిల్లాకు ఒక కోటి రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని, అట్టి నిధులు గ్రామ పంచాయతీలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, డివిజనల్ పంచాయతీ అధికారి సురేందర్, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి



- **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్, 19ఏప్రిల్,( మనం బ్యూరో):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు,మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శనివారం గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలో ఐ,కె,పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు కొను గోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు త్రాగు నీరు,టెంట్, ఫ్లెక్సీ,అదే విధంగా గన్నీలు,ప్యాడి క్లీనర్ మౌలిక సదుపాయాలు లేక పోవడం గమనించి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఏ.పి.ఎం,సి.సి.పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో కనీస,మౌలిక సదుపాయాలు, ఏర్పాట్ల లో నిర్లక్ష్యం కు తావు లేకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్,ఎం.పి.డి. ఓ,తహశీల్దార్ లు ఉన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు



**బోధన్, ఏప్రిల్19(మనం న్యూస్):** మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకూడదని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధికారులను ఆదేశించారు.శనివారం కల్దుర్కి, నాగన్ పల్లి గ్రామాల రైతులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల పై సబ్ కలెక్టర్ను కలిశారు. సొసైటీ, ఐకేపీ సిబ్బంది ధాన్యం కొనుగోళ్లు క్రమబద్ధంగా చేపట్టడం లేదని, పైగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే కొనుగోలు చేయబోమని బెదిరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ఫిర్యాదులపై వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లో సీరియల్ ప్రకారం నమోదు చేసి, క్రమబద్ధంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం బోధన్ తహసీల్దార్ విఠల్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలిగకుండా, సరైన విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందికి సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆదివాసి ప్రజాసంఘాలకు వెంటనే క్షమాపణ చెప్పాలి



**మంగపేట ఏప్రిల్ 19, మనంన్యూస్):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని తాహసిల్దార్ కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ పోలేబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ ఆదివాసి సంఘాల ముసుగులో రాజకీయం చేస్త్రాను అనే మాట్లాడడం ఆశ్వాసదంగ ఉన్నది నిత్యం ఆదివాసి సమస్యలపై పోరాడుతూ ఆదివాసి చట్టాలు జీవోలకై నిరంతరం ఉద్యమాలు చేస్తున్న ఆదివాసి సంఘాలను విమర్శించడం సరైనది కాదు వెంటనే యొక్క ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయిన అయ్యోరి యానయ్య ఆదివాసి ప్రజా సంఘాలను రాజకీయ ముసుగులో అనే పదాన్ని ఉపసంహరించుకోవాలి లేదంటే స్థానిక సంస్థల ఎన్నికలు ఆదివాసి ప్రజాసంఘాలు తడాఖా చూపెడతాం ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, సలహాదారులు తోలేం నరసింహారావు, అన్నెబోయిన సమ్మయ్య, కొమరం రవికుమార్, తోలేం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, సీతక్క

**నిజామాబాద్, ఏప్రిల్ 19(మనం ప్రతినిధి):** జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి సంబంధిత శాఖల మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి గురించి కలెక్టర్ మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. యాసంగిలో జిల్లాలో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 40 శాతం మేర 3.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో సింహభాగం 3.12 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం సేకరణ జరిగిందని, దొడ్డు రకం ధాన్యం కేవలం 12 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని వివరించారు. మే చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లాలో అకాల వర్షాలు కురియలేదని, ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకుంటూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని వివరించారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. ధాన్యం సేకరణ కోసం సుమారు 2 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం కాగా, ఇప్పటికే జిల్లాకు కోటీ 20 లక్షల గోనె సంచులు వచ్చాయని, ఎక్కడ కూడా గన్నీ బ్యాగుల కొరత లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యత



ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం తూకం పూర్తి కాగానే సమగ్ర వివరాలతో రైతులకు రసీదులు అందిస్తున్నామని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. డిఫాల్ట్ లేని రైస్ మిల్లులకు ధాన్యం నిల్వలను కేటాయిస్తూ, మిల్లుల వద్ద కూడా ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం విక్రయించిన రైతులకు నిర్ణీత గడువులోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు టాబ్ ఎంట్రీలు చేయిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తుండడం వల్ల జిల్లాలో ఈసారి యాసంగిలోనూ సన్నరకం ధాన్యాన్ని 80 శాతానికి పైగా సాగు చేశారని, రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకే తమ ధాన్యాన్ని తెస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి లో మెరిసిన అమ్ధాపూర్ ఆణిముత్యం



**బోధన్ ఏప్రిల్ 19(మనం న్యూస్):** అమ్ధాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కాలేవార్ లక్ష్మి నారాయణ కుమారుడు కాలేవార్ సంకీర్త్ మాదాపూర్లోని నారాయణ కా లేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. శనివారం విడుదల చేసిన ఈఈ మెయిన్స్ ఫలితాల్లో సంకీర్త్ 99.73 శాతం పర్సెంటైల్ సాధించి, ఆల్ ఇండియా ర్యాంక్ 4000 లోకి ప్రవేశించారు.విద్యార్థి సంకీర్త్ తన ఈ విజయంతో గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంకీర్త్ కు అభినందనలు తెలియజేశారు.

## ఓలంపిక్స్ మెడల్స్ లక్ష్యంగా ఇందూర్ బిడ్డలు ఎదగాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్‌స్పోర్ట్స్,ఏప్రిల్ 19 (మనం న్యూస్):** గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన క్రీడా వార్షికోత్సవం 2024-2025 బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పెట్టిన పేరని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉండటం మన జిల్లాకు గర్వకారణం అన్నారు.గిరిరాజా కళాశాల విద్యార్థులు క్రీడాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం తో పాటు ఓలంపిక్స్ లో మెడల్స్ సాధించే విధంగా లక్ష్యం పెట్టుకొని ఉన్నత శిఖరాలకు




ఎదగాలన్నారు.యువత మారకద్రవ్యల, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా శారీరకంగా, మానసికంగా దృఢంగ ఉండటానికి క్రీడలు అలవాటు చేసుకోవాలన్నారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా పేరుతో గ్రామస్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సాహించేల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు మౌలిక సౌకర్యల కల్పనతో పాటు కోచ్ లను నియమించాలని సూచించారు.నిజామాబాద్ జిల్లాలో స్పోరట్స్ స్టేడియం నిర్మాణం విషయం అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలో స్టేడియం నిర్మాణం జరిగేల కృషి చేస్తానని తెలియజేసారు.గిరిరాజా కళాశాల పూర్వవిద్యార్థిగా, అర్బన్ ఎమ్మెల్యేగా కళాశాల అభివృద్ధికి తగిన నిధులు ప్రభుత్వం నుండి వచ్చేల కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధి విషయంలో అవసరమైతే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పని చేస్తాం అన్నారు.అనంతరం వివిధ క్రీడా రంగాలలో విజేతలుగా నిలిచినా క్రీడాకారులకు మెడల్స్, బహుమతులను ఎమ్మెల్యే క్రీడాకారులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పీ రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రంగా రత్నం, పిడి డాక్టర్ బాలమణి,తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



- లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం

**నిజామాబాద్,ఏప్రిల్ 19(మనంప్రతినిధి):** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రైతు మహోత్సవం ఏర్పాట్లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపడుతున్న ఈ రైతు మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు హాజరై వారు పండించిన ఉత్పత్తులను ప్రదర్శిస్తారని, సహజసిద్ధమైన పద్ధతులలో పంటల సాగు, ఆధునిక యాంత్రీకరణ వినియోగం, అధునాతన వంగడాలు, పసుపు ఆధారిత ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు తదితర అంశాలకు సంబంధించి సుమారు 150 వరకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సాగు రంగానికి ఉపకరించే నూతన ఆవిష్కరణలతో కూడిన అధునాతన పరికరాలు, మేలురకం విత్తనాలను ప్రదర్శిస్తారని అన్నారు. వ్యవసాయం, అనుబంధ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్ కంపెనీలు, ఎఫ్పీఓలు, ఇతర ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయని వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు సాగు రంగంలో అవలంభించాల్సిన ఆధునిక విధానాలు, అధిక దిగుబడుల సాధనకు పాటించాల్సిన పద్ధతులు, పెట్టుబడులను ఎలా తగ్గించుకోవడం, అధిక లాభాలను అందించే పంటలను ఎలా ఎంపిక చేసుకోవాలి తదితర అంశాల గురించి అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రగతిశీల అవార్డు గ్రహీత రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకుంటారని తెలిపారు. ఇలా విశేష ప్రాధాన్యతతో కూడిన రైతు మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు జరిపించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టాల్ల్స్, వేదిక, షామియానాలు, సిట్టింగ్ ఏర్పాట్లు, తాగునీటి వసతి, పార్కింగ్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతు మహోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ కమిషనరేట్ నుండి హాజరైన ఏ.డీ.ఏ లు హుస్సేన్ బాబు, వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.



## పదోన్నతలు పొంది జిల్లా కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ అధికారి

**భీంగల్, ఏప్రిల్ 19( మనం న్యూస్):** మున్సిపల్ కార్యాలయం లో శనివారం కమిషనర్ కి పదోన్నతి పొందిన దానికి మున్సిపల్ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కమిషనర్ కి గ్రేట్ 3 నుండి గ్రేట్ 2 పదోన్నతి వచ్చినందున ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ ఆర్ ఐ బండి రాజేశ్వర్ వార్డ్ ఆఫీసర్. బిల్ కలెక్టర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంప్లాయిస్ జేఏసీ నూతన కార్యవర్గం



**నిజామాబాద్ కలెక్టరేట్,ఏప్రిల్ 19( మనం న్యూస్):** జిల్లాలో నూతనంగా ఏర్పాటైన ఎంప్లాయిస్ జేఏసీ కార్యవర్గం జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ తో పాటు కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్, రాజీవ్ గాంధీ హనుమంతు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు పుష్పగుచ్ఛని అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎంప్లాయిస్ జేఏసీ అనేది ఒక పెద్ద కుటుంబం లాంటిదని ఆయన అన్నారు.

ప్రభుత్వపరంగా ఎంప్లాయిస్ ఉద్యోగుస్తులకు రావలసిన అన్ని బెనిఫిట్స్ లను సకాలంలో అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన ప్రభుత్వ ఉద్యోగుస్తులకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులకు ప్రజల వద్దకు పాలన వంటి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరేందుకు ప్రభుత్వ ఉద్యోగుస్తులం సహాయ శక్తుల వరకు పనిచేస్తామని ఆయన సూచించారు. అనంతరం శనివారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ని, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ని ఐ డి ఓ సి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి, బొకే అందజేసి, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా కార్యవర్గం నూతనంగా ఏర్పడిందని తెలియజేసి, ఉత్తర్వులను అందజేసిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ , జిల్లా కన్వీనర్ అలుక కిషన్ , కో కన్వీనర్ మోహన్ రెడ్డి అనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ నూతనంగా ఎన్నికైన టీ జి ఈ జేఏసీ కార్యవర్గాన్ని అభినందించి, సభ్యులందరికీ శుభాభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కో చైర్మన్లు యు టి ఎఫ్ రమేష్ టి జి ఆర్ ఈ ఎస్ ఏ ఎల్,. రమణ రెడ్డి , ఎస్ టి యు ధర్మవీర్ , క్లాస్ ఫోర్ నేరెళ్ల శ్రీనివాస్ టిఆర్టిఎఫ్ , బి.కృష్ణారెడ్డి పెన్షనర్ అసోసియేషన్ ఎమ్. రవీందర్ ,వైస్ చైర్మన్, రామ్మోహన్ రావు టి జి ఈ జేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

## వారు చట్టాలు చేస్తే.. పార్లమెంటును మూసేయాలి: బీజేపీ ఎంపీ కీలక వ్యాఖ్యలు

**ఢిల్లీ, ఏప్రిల్ 19 :** సుప్రీం కోర్టు ఉత్తర్వులపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. వక్ఫ్ సవరణ చట్టం, బిల్లులపై రాష్ట్రపతికి గడువు విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై బీజేపీ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదని ఇప్పటికే ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై తాజాగా భాజపా ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. ''ఒకవేళ సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే గనుక.. పార్లమెంట్ భవనాన్ని మూసివేయాలి'' అని దూబే తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్గా మారింది.



రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలపడానికి రాష్ట్రపతికి, గవర్నర్లకు మూడు నెలల గడువు విధిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ పంపిన బిల్లులను రాష్ట్రపతి ఎటూ తేల్చకపోతే అప్పుడు రాష్ట్రాలు నేరుగా తమను ఆశ్రయించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, ఈ పరిణామాలపై ఉపరాష్ట్రపతి అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఫలానా సమయంలోగా నిర్ణయాలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించజాలదని అన్నారు. ప్రజాస్వామ్య శక్తులపై అణు క్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదని పేర్కొన్నారు. మరోవైపు న్యాయస్థానం ఉత్తర్వులను ప్రతిపక్షాలు స్వాగతిస్తున్నాయి.

## జాతీయం- అంతర్జాతీయం

## 110 మంది జేఈఈ అభ్యర్థుల ఫలితాలు నిలుపుదల: ఎన్టీఏ

**ఢిల్లీ, ఏప్రిల్ 19:** 110 మంది జేఈఈ అభ్యర్థుల ఫలితాలను ఎన్టీఏ నిలుపుదల చేసింది. జేఈఈ (మెయిన్) సెషన్-2 ఫలితాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పర్సంటైల్ స్కోరును వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 110 మంది జేఈఈ అభ్యర్థుల ఫలితాలు నిలిపివేసింది. వారు అక్రమాలకు పాల్పడ్డారని, ఫోర్జరీ పత్రాలు ఉపయోగించినట్లు గుర్తించామని ఎన్టీఏ అధికారులు తెలిపారు.

కాగా.. జనరల్ విభాగంలో 93.102, ఈడబ్ల్యూఎస్- 80.383, ఓబీసీ-79.431, ఎస్సీ-61.15, ఎస్టీ-47.90 పర్సంటైల్ స్కోర్ను కటాఫ్గా నిర్ణయించారు. ఈ స్కోర్కు సమానం, అంతకంటే ఎక్కువ స్కోర్ పొందినవారు మాత్రమే మే 18వ తేదీన జరగనున్న జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష రాసేందుకు అర్హత సాధిస్తారు. రెండు విడతల్లో కలిపి మొత్తం 24 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. అడ్వాన్స్డ్ పరీక్షకు ఏప్రిల్ 23 నుంచి మే 2 వరకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు.

ఇదిలాఉంటే.. తొలుత గురువారమే జేఈఈ (మెయిన్) రెండో సెషన్ పేపర్ -1కు సంబంధించిన తుది కీని జాతీయ పరీక్షల మండలివిడుదల చేసినప్పటికీ.. కొన్ని గంటల్లోనే తొలగించింది. ఇందుకు కారణమేంటో తెలపకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర గందరగోళానికి గురైన విషయం తెలిసిందే. దీంతో శుక్రవారం ఉదయం స్పందించిన ఎన్టీఏ.. శనివారం లోగా ఫలితాలు విడుదల చేయనున్నట్లు 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. అలాగే, ఈ మధ్యాహ్నం 2 గంటల కల్లా తుది కీ విడుదల చేస్తామని ప్రకటించడంతో విద్యార్థులు ఎదురు చూశారు. అయితే, తుది కీని సైతం చెప్పిన సమయం కన్నా గంటకు పైగా ఆలస్యంగా విడుదల చేయడంతో ఎన్టీఏ అధికారుల తీరుపై పలువురు నెటిజన్లు అసహనం వ్యక్తంచేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.

## బంగ్లాలో హిందూనేత హత్య.. తీవ్రంగా స్పందించిన భారత్

**ఢాకా, ఏప్రిల్ 19:** బంగ్లాదేశ్లో హిందూ మైనారిటీ నేత మృతి ఘటనపై భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైస్వాల్ స్పందించారు.

బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతోన్న దాడులపై తాజాగా భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మైనారిటీల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బంగ్లాలో దినాజ్పూర్లో భబేశ్ చంద్ర మృతి ఘటన వేళ విదేశాంగశాఖ స్పందన వచ్చింది.''బంగ్లాదేశ్లో హిందూ మైనార్టీ నేత భబేశ్ చంద్ర రాయ్ కిడ్నాప్, దారుణ హత్య గురించి మా దృష్టికి వచ్చింది. ఆ ఘటన ఎంతగానో కలచివేసింది. బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వపాలనలో హిందూ మైనారిటీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది ఇంకో ఘటన. గతంలో ఈ తరహా దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్ష లేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఈ ఘటనను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎలాంటి సాకులు, వివక్ష లేకుండా మైనారిటీలను రక్షించే బాధ్యత ఈ తాత్కాలిక ప్రభుత్వం నిర్వహించాలని మరోసారి గుర్తుచేస్తున్నాం'' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.ఉత్తర బంగ్లాదేశ్ లోని దినాజ్‌పూర్‌కు చెందిన భబేశ్ చంద్రరాయ్ (58)కు గురువారం సాయంత్రం ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ఇంట్లోనే ఉన్నానని భబేశ్ అవతలి వ్యక్తికి చెప్పారు. అరగంట తర్వాత నలుగురు వ్యక్తులు ఆయన ఇంటికి వచ్చి బలవంతంగా తీసుకెళ్లినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు గాలింపుచర్యలు చేపట్టిన పోలీసులకు నరబరి గ్రామంలో భబేశ్ తీవ్రగాయాలపాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ కన్పించారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే ఆయన మృతి చెందారు. దుండగులు అతడిని తీవ్రంగా కొట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మాజీ ప్రధాని షేక్హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాదేశ్ లో మైనారిటీలు, హిందువులపై క్రమంగా దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై భారత్ కూడా స్పందించింది. పొరుగుదేశంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని పేర్కొంది.

## జమ్మూకశ్మీర్లో ప్రొఫెస్ప సైనికుల దాడి.. విచారణ చేపట్టిన ఆర్మీ

**కశ్మీర్, ఏప్రిల్ 19:** జమ్మూకశ్మీర్లో తనపై పలువురు ఆర్మీ సిబ్బంది దాడి చేశారంటూ ఒక ప్రొఫెసర్ చేసిన ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టారు.

జమ్మూకశ్మీర్లో వాహనాల తనిఖీ సమయంలో కొందరు సైనికులు తనపై దాడి చేశారని యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు ఆరోపించారు. దీనిపై భారత సైన్యాధికారులు విచారణ చేపట్టారు. రాజౌరీ జిల్లాలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.

ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీలో లియాఖత్ అలీ ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. ఆయన మరికొందరితో కలిసి ఒక వివాహ వేడుకకు హాజరై కలకోట్కు తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఆర్మీ సిబ్బంది తనపై దాడి చేశారని అలీ ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. 'నా కుటుంబంలోను ఎంతోమంది సైన్యంలో ఉన్నారు. అందుకు నేను ఎంతో గర్వపడతాను. కానీ, ఈ రోజు జరిగిన ఘటన ఆ గౌరవాన్ని తగ్గించింది. వారు నా గుర్తింపుకార్డును చూపించమన్నారు. అది చూపించేందుకు కారు దిగుతున్న నాపై అనూహ్యంగా దాడి చేశారు. వారి ఆయుధాలతో నా తలపై కొట్టి గాయపరిచారు. దీనికి వాళ్లు నాకు క్షమాపణ కూడా చెప్పలేదు. సైన్యం మన



దేశానికి గర్వకారణం. నాకు న్యాయం జరగాలి' అని ప్రొఫెసర్ పేర్కొన్నారు. తన తలకు ఆరుకుట్లు పడినట్లు ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెల్లడించారు.

ఇక, దీనిపై ఆర్మీ అధికారులు స్పందించారు. ఉగ్రవాద కదలికలపై సమాచారం అందడంతో సైనిక సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకుందని వెల్లడించారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అయితే, తనిఖీ సమయంలో ఆ వ్యక్తి విధుల్లో ఉన్న సిబ్బంది నుంచి ఆయుధాలు లాక్కునేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సిబ్బందితో గొడవ పడినట్లు వెల్లడించారు. దీనిపై పూర్తి విచారణ జరిపి, సిబ్బంది ఎవరైనా దురుసుగా ప్రవర్తించినట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ ఘటనను పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఖండించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్మీని కోరారు. జమ్మూకశ్మీర్ భాజపా మాజీ అధ్యక్షుడు రవీందర్ రైనా కూడా దీనిపై స్పందించారు. మన దేశంలో చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. దాడి ఎవరు చేసినా వారు తగిన పర్యవసానాలు ఎదుర్కోక తప్పదని ప్రొఫెసర్కు హామీ ఇచ్చారు.

# రైతులకు మేలు భూభారతి భూభారతి చట్టం

- భూభారతి పై ప్రజలకు అవగాహన సదస్సు
- భూభారతి రైతులకు ఒక వరం
- రైతుకు అండగా ఉండేందుకు చట్టం తీసుకువచ్చాం
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



తిరుమలగిరి, ఏప్రిల్ 19.మనం న్యూస్: రైతులకు ఏలాంటి .వివాదాలు లేకుండా సమస్యను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిందని తుంగతుర్తి ఎంఎల్ ఎ మందుల సామేలు అన్నారు.శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం -2025 అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ రాంబాబు అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం పై అవగాహన నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి ప్రారంభించారు. సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టంవిది విధానాలు వివరించారు. రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యేలా జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని, భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఎంతో మంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం తేవడం జరిగిందని రాష్ట్రంలో తొలి విడతగా 4 మండలాల్లో అమలు చేస్తున్నామని, ధరణి కంటే ముందు ఉన్న స్టేటస్ భూభారతి పోర్టల్ లో ఉండబోతున్నాయి. అన్నారు. భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని,ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారిని త్వరలో నియమిస్తామని తెలిపారు. రైతు భూముల సమస్యలకు త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనలతో ధరణి పోర్టల్ అమలు చేసి రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. ధరణి పోర్టల్ లో ఏ ఒక్క నిర్దిష్టమైన సమస్య పరిష్కరించలేదన్నారు. మధ్య దళారులు రైతులను దోపిడీ చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని. మహిళలకు ఫ్రీ బస్సు. 500 కు గ్యాస్ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వాటితోపాటు నేడు రాష్ట్రంలోనే సన్నబియ్యం పంపిణీ భారత దేశంలోనే తొలి రాష్ట్రమని ఆయన అన్నారు దాంట్లో భాగంగానే నేడు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్. పిఎసిఎ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ తహసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ ఏవో నాగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ యాదగిరి డిప్యూటీ తహసిల్దార్ జానీ మమ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు రైతులు,మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి,ఆన్ లైన్ బెట్టింగ్ నిర్మూలించాలి



మోటకొండూర్, ఏప్రిల్ 19 (మనం న్యూస్): డ్రగ్స్ గంజాయి, ఆన్ లైన్ బెట్టింగ్ నిర్మూలించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ, గడ్డం వెంకటేశం అన్నారు. డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ నిర్మూలించాలని ఆరవ రోజు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర మోట కొండూరు మండల కేంద్రానికి చేరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయికి బానిసలు కావద్దని జీవితాన్ని మెరుగుపరుచుకొని ఉన్నతంగా జీవించాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ వ్యామోహంతో లక్షల వేల రూపాయల అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకుని చనిపోతూ ఉన్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అవగాహన సదస్సులు, డ్రగ్స్ గంజాయి సప్లై చేసే వారిపై ఉక్కు పాదం మోపాలని అన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలని అన్నారు. డివైఎఫ్ఐ యువజన సంఘం, విద్యార్థి యువత ఉపాధి అవకాశాలకు పోరాటాలకే పరిమితం కాకుండా చెడు వ్యసనాలపై పోరాటం కూడా చేస్తుందని అన్నారు.డివైఎఫ్ఐ యువ చైతన్య యాత్రకు సంఘీభావం ప్రకటించిన ప్రజా సంఘం సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, సిఐటియు నాయకులు గోసంగి పరమేశ్వర్, సర్వయ్య, వడ్డబోయిన వెంకటేశం, సైకిల్ యాత్ర బృందం సభ్యులు బండారు శ్రవణ్, దుబ్బాక జగన్, జోకు మహేష్, సోయెల్, ఇర్లపాక ముత్యాలు, శ్రీమాన్, సాజిత్, నేహాల్, సంపత్, మైసయ్య, కిషన్, భాస్కర్, నర్సింహా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

వలిగొండ, ఏప్రిల్ 19 (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రజతోత్సవ సభ విజయవంతంకై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ నేతలు పార్టీ కార్యకర్తలను పెద్ద ఎత్తున సభకు తరలించాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని తిరిగి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కూడా చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, ఎండి అప్రోజ్, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, నాయకులు పల్సం రమేష్, కొమురెల్లి సంజీవరెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, డేగల పాండరి, పడమటి మమత పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు రుణసహాయం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట, ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అని నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ తదితర యువకులకు ఉపాధి కల్పన నిమిత్తం ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రభుత్వ సూచించిన లక్ష్యాల ప్రకారం లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం ఇబ్బందులు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెజస్ కోరారు. శనివారం కలెక్టరేట్ లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోనీ బ్యాంకర్స్ ,సంబంధిత అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం ద్వారా జిల్లాలో 60,502 దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు లక్ష్యాల ప్రకారం రుణాలు అందించాలని సూచించారు. దివ్యాంగులకు ఐదు శాతం అవకాశం కల్పించాలని, ప్రభుత్వం ఒక మంచి సదుద్దేశంతో యువత స్వయం ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ప్రవేశపెట్టిందని వారికి కావలసిన సౌకర్యాలను అందించాలని తెలిపారు. రుణాలు అందించడంలో బ్యాంకర్లు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, డి ఆర్ డి ఏ పిడి వివి అప్పారావు ,డిటి డి ఓ శంకర్, డిఎండబ్ల్యూ ఓ జగదీశ్వర్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఆర్ దినేష్ కుమార్, ఐఓబి బ్యాంకు మేనేజర్ వి నాగబాబు, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవి ,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం సురేష్ ,కెనరా బ్యాంక్ మేనేజర్ ఎస్ కళ్యాణ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజేష్, బ్యాంక్ ఆఫ్ మలేషియా తిరుపతమ్మ, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# భవిత సెంటర్ పై అవగాహన కార్యక్రమం



ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 19 (మనం న్యూస్): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అదేశాలనుసారం మండల న్యాయ సేవ అధికార సంస్థ అధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ (ఎంఆర్సి) ప్రాంగణంలో గల భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో మనోన్యాయ్ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు విద్యార్థులకి, వారి తల్లిదండ్రులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట మండల విద్యాధికారి ఎం.జ్యోతి హాజరయ్యారు. ఈ సదస్సులో భవిత సెంటర్ ద్వారా మానసిక, శారీరక వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, సదుపాయాల పై తెలిపి, విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థులకి ఈ కేంద్రంలో ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, సైకలాజికల్ తో మారి మేధస్సు మెరుగు పడటం కోసం ఉపయోగ పడుతుందని తెలియజేశారు. అదేవిధంగా న్యాయ సేవా అధికార సంస్థ పనితీరు, విద్యాహక్కు చట్టం, వికలాంగుల హక్కులు, తదితర అంశాలపై వారి తల్లిదండ్రులకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామన్నపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భవిత సెంటర్ కో ఆర్డినేటర్ జంగమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## కనకదుర్గ దేవాలయానికి విరాళాన్ని అందించిన డిఎస్పి



పెన్ పహాడ్, ఏప్రిల్ 19 (మనం న్యూస్): మండల పరిధిలోని లింగాల గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ గోపుర నిర్మాణం జరుగుతుండగా నారాయణపేట జిల్లాలో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన నల్లపు లింగయ్య ఆలయ గోపుర నిర్మాణానికి ఆలయ అభివృద్ధికి రూ. 50116 విరాళాన్ని దాతగా తన సహోదరుడు ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నల్లపు వెంకటేశ్వర్లు చేతులు మీదుగా ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి కి అందజేశారు ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ కనకదుర్గ అమ్మవారి దేవాలయం గోపుర నిర్మాణానికి దాతలు సహకారాన్ని అందించడం అభినందనీయమని ఇంకా ఎవరైనా దాతలు ఆలయ అభివృద్ధికి సహకరించవలసిన వారు తమ సహకారాన్ని వెంటనే అందించి గోపుర నిర్మాణం పూర్తయ్యేందుకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి మామిడి అరవిందు, గౌరవ సలహాదారులు మామిడి శ్రీనివాస్, కమిటీ సభ్యులు బట్టిపెల్లి సైదులు, దూదిపాల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాములలో బడిబాట




తిరుమలగిరి, ఏప్రిల్ 19 మనం న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకోసం ప్రైవేట్ పాఠశాలల తరహాలో ఇంటింటికి బడిబాట కార్యక్రమం, ర్యాలీ తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ ,ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన విద్య ప్రభుత్వ బడులలో అందుబాటులో ఉన్నందున, తాటిపాముల గ్రామంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకుని చక్కని విద్యా పొందాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయులు కాటే సత్తయ్య మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో సకల సౌకర్యాలు, అంకితభావం కలిగిన టీచర్స్ వున్నందున ఏ ఒక్క విద్యార్థి ప్రైవేట్ బడికి వెళ్లొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి




తుంగతుర్తి ,ఏప్రిల్ 19 (మనం న్యూస్): రాజ్యాంగంలో పొందుపరచ బడిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు శుక్రవారం తుంగతుర్తి మండలం వెంబడి గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాలీ ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. మన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచ బడిన ప్రకారం బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ఆనాడు ఇందిరా గాంధీ హయాంలోని పొందుపరచాలని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఈ దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజలకు దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు .ఆనాడు ప్రధాని మన్మోహన్ సింగ్ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని నేడు ఆ పథకం దేశవ్యాప్తంగా కోట్ల మందికి ఉపాధి హామీ అవకాశం కల్పించిందని ఆయన అన్నారు. భారతదేశం నేడు విపత్కర పరిస్థితి ఎదుర్కొంటుందని గత 10 సంవత్సరాలకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలనను కొనసాగిస్తున్నదని రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారని, దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన న్యాయం కల్పించాల్సిన పాలకులు, రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర అక్షేపణంగా ఉందని అన్నారు .రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను పక్కన పెడుతూ ప్రజల హక్కులను భంగం కలిగిస్తుందన్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పైన ఉన్నదన్నారు. అలాగే దేశంలో ఉన్న ప్రధాని మోదీ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ దళిత గిరిజనులను తీరని అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో ,మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని సుధాకర్, గుండగాని మహేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,మండల మహిళా అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, రుద్ర రామ చంద్రు ,జిల్లా నాయకులు దాసరి శ్రీను, సంకినేని రమేష్, లింగంపల్లి హనుమంతు, లింగంపల్లి కొమరెల్లి ,ఎర్రసాని లింగన్న ,గుండగానిగోపాల్ , గుండగాని మల్లయ్య ,లింగంపల్లి లక్ష్మీనరసింహ,దాసరి మధు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మతలపై మోడీ రాజకీయం మానుకోవాలి



సూర్యాపేట, ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి): ప్రధాని నరేంద్ర మోడీ మత రాజకీయాలను మానుకోవాలని భారత రాజ్యాంగం లో అన్ని మతాలు సమానమనే భావనను విస్మరించి మత స్వేచ్ఛను హరించే విధంగా మోడీ పరిపాలన కొనసాగిస్తూ దేశంలో ముస్లిం మైనారిటీలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని రిటైర్డ్ ఎస్సై షేక్ అబ్దుల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ముస్లిం మైనారిటీ జిల్లా నాయకులు ముఫ్తీ అస్రార్ సాహెబ్ లు విమర్శించారు . ఈనెల 22వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల మమతా బాంకెట్ హాల్లో జరుగు వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం సెమినార్ కు సంబంధించిన కరపత్రాలను పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో శుక్రవారం పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మోడీ దేశంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముస్లిం మైనారిటీలను, ఆదివాసీలను,దళిత, గిరిజనులు లక్ష్యంగా చేసుకొని దాడులు దౌర్జన్యాలు చేస్తున్నాడని తెలిపారు. అన్ని మతాలకు సమాన అవకాశాలు కల్పించే రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నారని రాజ్యాంగంలోని ఆర్టికల్స్ ప్రకారం మత స్వేచ్ఛ, సమానత్వ హక్కు,ఆస్తి హక్కు వంటి వాటిని విస్మరించి నియంతృత్వాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ పీఠికలోని లౌకిక, ప్రజాస్వామ్య,సామ్యవాద అంశాలను తుంగలో తొక్కుతూ మతం,కులం పేరుతో దేశంలో కల్లోలను సృష్టిస్తూ మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. లౌకిక పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రజలకు సంబంధించిన బిల్లులు ఆమోదించడంలో జాప్యాన్ని ప్రదర్శించే గవర్నర్లు, రాష్ట్రపతులు 48 గంటల్లోనే వర్క్ సవరణ చట్టాన్ని ఆమోదించడం వెనుక మతలబు ఏమిటో తెలపాలని ప్రశ్నించారు. దేశంలో ప్రజా సమస్యలు ఏమి లేనట్టుగా వక్షు గురించి ఈ విధంగా చట్టాలు చేయడం దుర్మార్గం అన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా మోడీ ఉండడం దుర్మార్గమని రాజ్యాంగ విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తూ దేశంలోని ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా మోడీ అనుసరిస్తున్న రాజ్యాంగ ముస్లిం మైనార్టీ దళిత వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం కోసమే సెమినార్లు సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సెమినార్కు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ హాజరవుతున్నట్టు తెలిపారు.ఈ సెమినార్కు మైనార్టీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలు రఫీయుద్దీన్,సలీం, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు డబ్బులు ఖాతాలో జమా

ఆర్మూర్, ఏప్రిల్ 19(మనంన్యూస్): ఆర్మూరు మండలం కొమన్ పల్లి గ్రామంలోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొదటి విడత బెస్మెంట్ లెవెల్ లో భాగంగా 1,00,000 రూపాయలు తోకల సంధ్యారాణి కి ఖాతాలో జమ చేయటం జరిగింది....నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని మాట ఇచ్చిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి తోకల సంధ్యారాణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొమన్ పల్లి కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్ గౌడ్ తో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.



# మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

- ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ ఐఐటి అకాడమీ



కోదాడ,ఏప్రిల్ 19(మనం న్యూస్): జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 2025 సెషన్2 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం విడుదల చేసింది.పర్సంటైలతోపాటు ర్యాంకులను ప్రకటించారు.ఈ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.కళాశాలకు చెందిన ఎస్.డి హుజైఫా ఆల్ ఇండియా స్థాయిలో 3,469 వ ర్యాంకు,టి రోహిత్ రెడ్డి 4,160,ఎస్ దీక్షిత 4,635వ ర్యాంకు,పి సూర్యప్రకాష్ 6,253వ ర్యాంకు,సిహెచ్ కుషాల్ సాయి స్వరూప్ రెడ్డి 8,241 ర్యాంకు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**కాటారం, ఏప్రిల్ 19(మనంన్యూస్):** భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి నిపుణుల క్షమిటితో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా. పరిష్కరించడానికి అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం. లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాలని కానీ భూ భారతి చట్టంలో తహశీల్దార్ నుండి ఆర్డిఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ నకు వెళ్లాడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి ఏడాది భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను నవనీకరణ చేస్తారని తెలిపారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లోని రికార్డులు ఆధారంగా బ్యాంకర్లు రుణాలు ఇస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై ప్రతి ఒక్కరూ సమగ్రమైన అవగాహన కలిగిఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ప్రభుత్వ పరంగస్ ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూములకు హక్కులు, పట్టాదారు.పాసు పుస్తకాలు అందచేస్తామని, భూమి వివరాలను కూడా మ్యాపులోపొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున రెవెన్యూ అధికారులు సమగ్రమైన, స్పష్టమైన అవగహన కలిగి ఉండాలని ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 4 మండ లాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. వచ్చే నెలలో మన జిల్లాలోఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఈ చట్టాన్ని. పటిష్టంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని, అందరం కలిసి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడు తుందని రైతులు అవగహన కలిగి ఉండాలని, ఏదేని సహాయతకు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డులాగే భూధార్ కార్డు జారీ చేస్తామన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు.

భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్లో అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో దరఖాస్తుకు పది రూపాయల ఫీజు చెల్లిస్తే తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్ గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భానోత్ రవిచందర్



**ములుగు, ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి):** ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన వైనాల రవి గారు ఇటీవలే అనారోగ్య కారణాల వల్ల మరణించగా ఈ రోజు రాష్ట మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారి తనయుడు రాష్ట యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మంత్రి సీతక్కఎల్లప్పుడూ అండగా ఉంటారని హామీ ఇచ్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజు, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న, మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్,మాజీ సర్పంచ్ జింజిరాల దేవన్న,మాజీ ఉపసర్పంచ్ దొంగరి మహేందర్,జిల్లా నాయకులు లక్కీ,యూత్ నాయకులు గూడెపు రాకేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగనాన్ని సందర్శించిన ఎంపీ



**వరంగల్, ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం ఏప్రిల్ 27న ఎల్కతుర్తి, హనుమకొండ లో జరుగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగనాన్ని సందర్శించడం జరిగింది.ఈ సభ ఏర్పాటు, పార్కింగ్, స్టేజి తదితరులు పనులను పర్యవేక్షించారు. అనంతరం ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ,27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సుమారు పది నుంచి పదిహేను లక్షల వరకు తెలంగాణ నలుమూలల నుంచి ప్రజలు పాల్గొంటారు అని,కనీ వీని ఎరుగని రీతిలో ఈ సభ జరుగుతుంది అని వద్దిరాజు పేర్కొన్నారు. అనంతరం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారి ఆహ్వానం మేరకు వారి నివాసం లో మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే లు మాజీ ఎంపీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్**

**మంత్రి ఉత్త ఉత్తంకుమార్ రెడ్డి**



మహబూబాబాద్/ములుగు, ఏప్రిల్ 19. (మనం ప్రతినిధి): రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మే మొదటి వారం నుండి వరి కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎస్.ఓ ప్రేం కుమార్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హనుమకొండలో కారుతో సహా నూగూరు వెంకటాపురం యువకుడి అదృశ్యం



**అంతులేని మిస్టరీ**

**వెంకటాపురం/నూగూరు ఏప్రిల్ 19,( మనంన్యూస్):** ములుగు జిల్లా మండల కేంద్రమైన నూగూరు వెంకటాపురం పట్టణానికి చెందిన చిడెం సాయి ప్రకాష్ అనే యువకుడు ఈనెల 15వ తేదీ మంగళవారం సాయంత్రం వెంకటాపురం నుండి తన బంధువులను హనుమకొండలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు వైద్యం కోసం తన కారులో తీసుకువెళ్లి అదృశ్యమయ్యారు . అయితే హాస్పటల్లో జాయిన్ చేసిన అనంతరం ,ఫోన్ కొంత సమయం పాటు రింగ్ అయి, నో రిప్లై ఆన్సర్ తో, బుధవారం నుండి స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు సాయి ప్రకాష్ బంధువులు తెలిపారు. అదృశ్యమైన సాయి ప్రకాష్ వెంకటాపురంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ను ఏర్పాటు చేసి అనేక పర్యాయాలు రక్తదాన శిబిరాలను నిర్వహించి, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన మంచి యువకుడుగా, ఈ ప్రాంతంలో పేరు తెచ్చుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల తో పాటు పోలీస్ శాఖ ఇతర శాఖలతో సత్సంబంధాలు కలుపుకొని, అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి,రక్తదానంతో ప్రాణదానం చేసీ ఆపద్బాంధవుడుగా ప్రాణదాతగా పేరుగాంచారు కాగ తన సొంత కారును అప్పుడప్పుడు కిరాయిలకు తానే డ్రైవర్ గావేళ్తూ , పనులు బిజీ ఉన్నప్పుడు డ్రైవర్ను పెట్టుకొని టాక్సీ నిర్వహించేవాడు. మంచి మనిషిగా ప్రతి ఒక్కరిని నవ్వుతూ మాట్లాడుతూ, చేయూత సంస్థ ద్వారా అనేకమందికి సహాయం చేసి, సమాజంలో ఆదర్శ యువకుడిగా పేరుగాంచారు. సమాజశావే పరమార్థంగా అనేక రత్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి వెంకటాపురంలో కార్యాలయం ఏర్పాటు చేసుకొని ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసి ప్రజల ద్రాహార్తిని కూడా తీర్చే యువకుడు సాఇప్రకాశ్ మంగళవారం సాయంత్రం హనుమకొండ ప్రైవేటు వైద్యశాలకు తన సొంత కారులో తానే డ్రైవ్ చేస్తూ బంధువులను తీసుకువెళ్లి అదృశ్యం అవటం పట్ల, వెంకటాపురంలో చర్చనీయాంసమైంది. ఈ మేరకు వెంకటాపురంలోని వారి బంధువులు వెంకటాపురం పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేశారు. అయితే అదృశమైంది హనుమకొండ కాబట్టి, అక్కడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయమని స్థానిక పోలీస్ అధికారులు చెప్పటంతో, హన్మకొండ వెళ్లి అక్కడ పోలీస్ స్టేషన్లో సాయి ప్రకాష్ సోదరుడు పిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే సెల్ఫోన్ స్విచ్ ఆఫ్ తో ఉండటం తో తమ కుమారుడు సాయి ప్రకాష్ ఏమైపోయా డోనని వారి కుటుంబ సభ్యులు, కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సాయి ప్రకాష్ మిస్ అఇ అయిదు రోజులు కావస్తున్న శనివారం వరకు కూడా ఎటువంటి సమాచారం అందుబాటులోకి రాలేదు. చేయూత సేవా సంస్థ వ్యవస్థాపకుడు, యువకుడు సాయి ప్రకాష్ అదృశ్యం పై అనేక విధాలుగా చర్చించుకుంటూ, పలువురు గుసగుసలు కథనాలతో చెవులు కొరుక్కుంటున్నారు. అయితే చిడెం సాయి ప్రకాష్ ఎక్కడ ఉన్నా క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని, సాఇ కుటుంభం, రక్తదాతలు, మరియు వారి అభిమానులు, స్నేహితులు, బంధు మిత్రులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

## డి.ఎం. డి.సి.ఎస్.ఓ.లో కంట్రోల్ రూం ఏర్పాటు



- **టోల్‌ఫ్రీ నెంబర్ 9347416178**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు,ఏప్రిల్ 19, మనం ప్రతినిధి:** జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు. ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ : 9347416178 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా లోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కార్డులు లేనివారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డులు లో పేరు అదనంగా జత చేయడానికి మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 7, 2025 నుండి ఈ ప్రక్రియ కొనసాగుతుందని మీ సేవ నందు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అర్హులను గుర్తించి వారికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. జిల్లా ప్రజలు కొత్త రేషన్ కార్డు కోసం మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చునీ ఆ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో

- **సహపంక్తి భోజనం చేసిన ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ /దుగ్గొండి: 19 ఏప్రిల్ (మనం ప్రతినిధి):** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని ముద్దునూరులో సన్న బియ్యం లబ్ధిదారుడు దిద్దే సరోజన చేరాలు కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు. మీతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ .... సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలా మంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, సన్నబియ్యం మార్కెట్లో కొనుక్కుని తినేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం... తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి



సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు.

**జిల్లా కలెక్టర్**

**డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ**

రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసిన సన్నబియ్యం భోజనం చాలా బాగుందని, మన ప్రాంతంలో రైతులు పండించిన వరిధాన్యపు బియ్యాన్ని మనం తినే అవకాశం దక్కడం అదృష్టంగా భావించాలని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా రేషన్ దుకాణాల్లో బియ్యం నిల్వలు లేకుండా ప్రతీకార్డుదారు సన్నబియ్యం తీసుకెళ్తున్నారన్నారు. ఇప్పటి వరకే రేషన్ దుకాణాల్లో 90శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కాలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- **నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**
- **ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు**
- **భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**గోవిందరావుపేట, ఏప్రిల్ 19 (మనంన్యూస్):** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శనివారం ములుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణం లో, గోవిందరావు పేట మండలం కేంద్రం లోని రైతు వైదిక లో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సులలో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, తహసీల్దార్లు విజయ భాస్కర్, సృజన్ కుమార్, ఎం పి డి ఓ లు రామక్రిష్ణ, జవహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.






# కుర్రాళ్లు.. అదుర్స్

టీ20 క్రికెట్ అంటేనే కుర్రాళ్ల ఆట. ఈ ఫార్మాట్లో ప్రపంచ అత్యుత్తమ లీగ్ అయిన ఐపీఎల్ ఎందరో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తెచ్చింది. ఈ సీజన్లో కూడా యువ ఆటగాళ్లు దూకుడు చూపిస్తున్నారు. ఇప్పటికే లీగ్ లో కొంత ప్రభావం చూపిన ఆటగాళ్లకు తోడు.. కొత్త కుర్రాళ్లు ఈ సీజన్లో అందరి దృష్టినీ తమ వైపు తిప్పుకొంటున్నారు. ప్రియాంశ్ ఆర్య.. ఈ సీజన్లో బ్యాటింగ్ సంచలనం అంటే ఇతనే. 23 ఏళ్ల ఈ దిల్లీ కుర్రాడు.. పంజాబ్ కింగ్స్ తరఫున ఓపెనర్ గా విధ్వంసక బ్యాటింగ్ తో అదరగొడుతున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ మీద అతను కేవలం 39 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. తన తొలి మ్యాచ్లోనే 23 బంతుల్లో 47 పరుగులు చేసి ఐపీఎల్ కెరీర్ ను ఘనంగా ఆరంభించిన ప్రియాంశ్.. తర్వాతి రెండు మ్యాచ్ ల్లో విఫలమైనప్పటికీ, చెన్నై మీద చెలరేగిపోయాడు. చివరి రెండు మ్యాచ్ ల్లోనూ దూకుడైన బ్యాటింగ్ తో ఆకట్టుకున్నాడు. సీజన్ ఆరంభానికి ముందు దిల్లీ ప్రిమియర్ లీగ్ లో ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లతో ఐపీఎల్ ఫ్రాంఛైజీల దృష్టిలో పడ్డ ప్రియాంశ్.. వేలంలో ఏకంగా రూ.3.8 కోట్లు పలికాడు. ఆ రేటు ఎక్కువేమీ కాదని తన ప్రదర్శన చూస్తే అర్థమవుతోంది. ఈ సీజన్లో ఇప్పటిదాకా ప్రియాంశ్ 7 మ్యాచ్లాడి 232 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 200 పైనే కావడం విశేషం.

ప్రపంచ క్రికెట్లో విలక్షణమైన శైలి కలిగిన స్పిన్నర్లలో సునీల్ నరైన్ ఒకడు. బంతి వేసే చేతిని వెనుక దాచిపెట్టుకుని పరుగెత్తుకుంటూ వచ్చి ఆశ్చర్యపరిచే బంతులతో బ్యాటర్లను బోల్తా కొట్టించడం నరైన్ కే చెల్లు. ఆ శైలిని అనుకరించడం కష్టమైన పని. కానీ దిల్లీ కుర్రాడు దిగ్వేశ్ సింగ్ రాఠి మాత్రం నరైన్ లాగే బౌలింగ్ చేయడంలో నైపుణ్యం సంపాదించాడు. అయితే కేవలం ఒకరి శైలిని అనుకరించినంత మాత్రాన విజయవంతం అవుతారనే గ్యారెంటీ ఉండదు. కానీ ఈ సీజన్లో నరైన్ కంటే ప్రమాదకరంగా తయారయ్యాడు దిగ్వేశ్. ప్రస్తుతం లఖ్ నవూ ప్రధాన బౌలింగ్ ఆయుధాల్లో దిగ్వేశ్ ఒకడు. పరుగులు కట్టడి చేయాలన్నా, వికెట్ పడగొట్టాలన్నా అతడి వైపే చూస్తున్నాడు రిషబ్ పంత్. పరుగుల వరద పారుతున్న ఈ ఐపీఎల్ సీజన్లో దిగ్వేశ్ ఎకానమీ రేటు 7.42 మాత్రమే. అతను 7 మ్యాచ్లో 9 వికెట్లు తీశాడు. దిల్లీ జట్టు ఈసారి నిలకడగా విజయాలు సాధిస్తూ సాగిపోవడానికి బౌలింగ్లో బలం ప్రధాన కారణం. ముఖ్యంగా స్పిన్ విభాగంలో ఆ జట్టుకు తిరుగులేదు. ఓవైపు కుల్దీప్ నిలకడగా వికెట్లు తీస్తూ ప్రత్యర్థులను దెబ్బ కొడుతుంటే.. అతడి కొత్త స్పిన్ భాగస్వామి కూడా చక్కటి ప్రదర్శన చేస్తున్నాడు. అతనే.. విప్రాజ్ నిగమ్. ఈ సీజన్ ముందు వరకు అభిమానులకు పరిచయం లేని ఈ పేరు.. దిల్లీ ఆడిన తొలి మ్యాచ్ లోనే మార్మోగింది. లఖ్ నవూతో తొలి మ్యాచ్ లోనే కీలకమైన మార్ క్రమ్ వికెట్ పడగొట్టడంతో పాటు భారీ లక్ష్య ఛేదనలో 39 పరుగుల మెరుపు ఇన్నింగ్స్తో విప్రాజ్ తన ఐపీఎల్ ఆగమనాన్ని ఘనంగా చాటాడు. తర్వాత బౌలింగ్ లో నిలకడగా రాణిస్తున్నాడు. సీజన్లో ఇప్పటిదాకా అతను 7 వికెట్లు పడగొట్టాడు. లోయరార్డర్ బ్యాటింగ్ లోనూ ఓ చేయి వేయగల విప్రాజ్ దిల్లీ కీలక ఆటగాళ్లలో ఒకడిగా మారాడు.

ప్రస్తుత ఐపీఎల్ లో భారత్ తరఫున అత్యధిక పరుగుల వీరుడు కోహ్లీనో, రాహులో, శుభ్ మనో కాదు.. సాయి సుదర్శన్. ఈ గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ 6 మ్యాచ్ ల్లోనే 54.83 సగటుతో 329 పరుగులు సాధించాడు. అందులో నాలుగు అర్ధశతకాలున్నాయి. నికోలస్ పూరన్ (357) మాత్రమే అతడి కంటే ముందున్నాడు. గత సీజన్లోనే సుదర్శన్ తనదైన ముద్ర వేశాడు. ఈసారి ఈ తమిళనాడు కుర్రాడు ఇంకా గొప్పగా రాణిస్తున్నాడు. కెప్టెన్ శుభ్ మన్ గిల్ తో కలిసి టైటాన్స్కు అద్భుత ఆరంభాలనిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గుజరాత్ 6 మ్యాచ్ ల్లో 4 గెలిచిందంటే అందులో సుదర్శన్ పాత్ర ఎంతో కీలకం. గత సీజన్లో సుదర్శన్ బాగా ఆడినా.. వేగం లేదనే విమర్శలు వచ్చాయి. కానీ ఈ సీజన్లో దూకుడు పెంచాడు. తన స్ట్రైక్ రేట్ 150కి పైనే ఉండడం విశేషం.

ఎక్కువగా దూకుడైన బ్యాటర్లే ఉన్న కోల్ కతా నైట్రైడర్స్ బ్యాటింగ్ లైనప్ లో.. కొంచెం కుదురుగా ఆడుతూ ఇన్నింగ్స్ను నడిపించే ఆటగాడు ఆంగ్ క్రిష్ రఘువంశీ. 2022 అండర్-19 ప్రపంచకప్ తో వెలుగులోకి వచ్చిన ఈ దిల్లీ కుర్రాడు.. ఈ తరం కుర్రాళ్లకు భిన్నమైన శైలిలో బ్యాటింగ్ చేస్తాడు. అడ్డదిడ్డంగా షాట్లు ఆడకుండా.. టెక్నిక్, టైమింగ్ ఉపయోగించి అందమైన షాట్లు కొడతాడు. వయసు తక్కువైనా అతడిలో ఎంతో పరిణతి కనిపిస్తుంది. ఎక్కువగా ఇంపాక్ట్ ప్లేయర్ గా ఆడుతున్న రఘువంశీ ఈ సీజన్లో 7 మ్యాచ్ లాడి 34 సగటుతో 170 పరుగులు చేశాడు. సన్ రైజర్స్తో మ్యాచ్ లో విలువైన అర్ధశతకంతో అతను జట్టును గెలిపించాడు. భవిష్యత్తులో టీమ్ఇండియాకు ఆడగల సత్తా ఉన్న కుర్రాడిగా రఘువంశీ గుర్తింపు తెచ్చుకున్నాడు.



# సంజు, ద్రవిడ్ మధ్య విభేదాలు?



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్, చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోని శిక్షణ బృందానికి మధ్య విభేదాలు ఉన్నట్లు కథనాలు వినిపిస్తున్నాయి. దిల్లీ క్యాపిటల్స్తో మ్యాచ్ సందర్భంగా డగౌట్ దృశ్యాలతో కూడిన ఓ వీడియో ఈ వాదనకు బలాన్ని చేకూరుస్తోంది. దిల్లీతో మ్యాచ్లో 19 బంతుల్లో 31 పరుగులు చేసిన సంజు.. పక్కటెముకల్లో నొప్పిగా ఉండటంతో రిటైర్ట్ హర్ట్ గా వెనుదిరిగాడు. అనంతరం ఈ మ్యాచ్ సూపర్ ఓవర్ కు దారితీసింది. సూపర్ ఓవర్ కు ముందు డగౌట్ దగ్గర ద్రవిడ్ బృందం జట్టుతో మాట్లాడుతుంటే సంజు తనకు సంబంధం లేనట్లుగా పక్కకు వెళ్తున్న వీడియో బయటకు వచ్చింది. మరో ఆటగాడు రమ్మని పిలుస్తున్నా.. తాను రాను అన్నట్లుగా చేతితో సంజ్ఞ చేస్తున్నట్లు కనిపించింది. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో దుమారం రేపుతోంది. కీలకమైన సూపర్ ఓవర్కు ముందు డగౌట్ లో ఆటగాళ్ల సమావేశం జరుగుతున్నప్పుడు సారథిగా సంజు భాగస్వామ్యం ఉంటుందని ఎవరైనా అనుకుంటారు. కానీ అతను పక్కకు వెళ్లడంతో జట్టులో ఏదో జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే శాంసన్ కు తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని ద్రవిడ్ అన్నాడు.



# గుజరాత్ టైటాన్స్కు ఐదో విజయం

ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఐదో విజయం అందుకుంది. సొంతగడ్డపై దిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన డీసీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని గుజరాత్ 19.2 ఓవర్లలో ఛేదించింది. వన్ డౌన్ బ్యాటర్ జోస్ బట్లర్ (97; 54 బంతుల్లో 48 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్ లు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ (36; 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు.షెర్ఫాన్ రూథర్ ఫోర్డ్ (43; 33 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్ లు) రాణించాడు. ఏడు మ్యాచ్ ల్లో దిల్లీకిది ఇది రెండో ఓటమి.



# అబ్బాయిలకు పీరియడ్ పెయిన్ వస్తే అణు యుద్ధాలే

నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే బాధ వర్ణణాతీతం. శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇక అప్పుడు వచ్చే మూడ్ స్వింగ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, నెలసరిలో వచ్చే నొప్పిని చులకనగా చూస్తే అది మరింత బాధగా ఉంటుంది. ఇదే విషయాన్ని ప్రస్తావించారు నటి జాన్వీ కపూర్. తనకు కూడా పీరియడ్ మూడ్ స్వింగ్స్ ఉన్నాయన్నారు. ''నాకు పీరియడ్స్ సమయంలో విపరీతమైన మూడ్ స్వింగ్స్ వస్తాయి. నా మాట తీరుని బట్టి నేను పీరియడ్స్లో ఉన్నానని ఎదుటి వారికి అర్థం అయిపోతుంది. అందుకే నేను చిరాకుగా మాట్లాడగానే 'నీకు ఇది ఆ సమయమా' అని అడుగుతారు. అయితే ఈ ప్రశ్న అడిగే విధానమే ఒక్కోసారి బాధను కలిగిస్తుంది. కొందరు ఈ నెలసరి నొప్పి అనేది చాలా చిన్న విషయంగా పరిగణిస్తూ వ్యంగంగా మాట్లాడతారు. దీన్ని అర్థం చేసుకున్నవాళ్లు మాత్రం మనకు ప్రశాంతత కలిగేలా ప్రవర్తిస్తారు. విశ్రాంతి తీసుకోమని సలహాలిస్తారు'' ''పీరియడ్ పెయిన్ అనుభవించేవారికి మాత్రమే తెలుస్తుంది. ఆ సమయంలో మేం పడే బాధను, ఈ మానసిక స్థితిని అబ్బాయిలు ఒక్క నిమిషం కూడా భరించలేరని కచ్చితంగా చెప్పగలను. ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే ఆ నొప్పికి అణుయుద్ధాలే జరిగేవేమో..!'' అని జాన్వీ చెప్పారు. ఈ విషయం గురించి ఆమె ధైర్యంగా మాట్లాడారంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. దీనిపై బహిరంగ చర్చ అవసరమని కొందరు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఇక ఇటీవల సమంతకూడా మహిళల నెలసరి సమస్యల గురించి మాట్లాడారు. ఇప్పటికీ కూడా కొందరు దీని గురించి బహిరంగంగా మాట్లాడాలంటే సిగ్గుపడుతున్నారని అన్నారు. అది పెద్ద తప్పు అన్నట్లు గుసగుసలాడుతుంటారని, ఈ ధోరణిలో మార్పు రావాలని కోరారు. ఇది మహిళల్లో జరిగే సహజ ప్రక్రియ అని తెలిపారు.

# పోలీసుల ముందుకు నటుడు 'షైన్ టామ్ చాకో'



మలయాళ ప్రముఖ నటుడు షైన్ టామ్ చాకో డ్రగ్స్ కేసులో పోలీసుల విచారణలో పాల్గొన్నాడు. కొద్దిరోజుల క్రితం కొచ్చిలోని ఓ హోటల్ లో డ్రగ్స్ వినియోగిస్తున్నారన్న సమాచారం రావడంతో పోలీసులు రైడ్ నిర్వహించారు. పోలీసుల రాకను గుర్తించిన షైన్ టామ్ చాకో అక్కడినుంచి పరారైనట్లు కొన్ని వీడియోలు వైరల్ అయ్యాయి. మూడో అంతస్తు నుంచి దూకి అక్కడి నుంచి ఆయన పారిపోయాడు. ఆ విజువల్స్ ఆధారంగా ఆయనకు నోటీసులు ఇచ్చారు.

తాజాగా పోలీసు విచారణకు తన న్యాయవాదితో హాజరయ్యారు. ఎర్నాకుళం నార్త్ పోలీస్ స్టేషన్ కు ఆయన వచ్చారు. విచారణ అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. కాగా షైన్ టామ్ చాకో డ్రగ్స్ తీసుకుంటారని గతంలోనే పలుమార్లు వార్తలు వచ్చాయి. రీసెంట్ గా మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటి విన్సీ సోనీ అలోషియన్ కూడా ఆయనపై పదునైన విమర్శలు చేసింది. సినిమా సెట్ లోనే ఆయన డ్రగ్స్ తీసుకున్నాడని చెప్పింది. ఆ సమయంలో తన పట్ల చాలా అభ్యంతరకరంగా ఆయన వ్యవహరించారని ఆమె చెప్పింది.

దసరా మూవీతో తెలుగులో క్రేజ్ తెచ్చుకున్న మలయాళ నటుడు షైన్ టామ్ చాకో. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విలన్ గా ప్రేక్షకులను మెప్పించారు. గతేడాది విడుదలైన టాలీవుడ్ మూవీ దేవరలోనూ కీలక పాత్ర పోషించారు. ఇటీవల విడుదలైన అజిత్ కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రంలోనూ కనిపించారు. గతంలో ఓ డ్రగ్స్ కేసులో ఆయన నిర్దోషిగా బయటపడిన సంగతి తెలిసిందే. 2015లో అతనిపై నమోదైన కేసులో షైన్ టామ్ చాకో కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. గతంలో వీరంతా కొకైన్ సేవించారని పోలీసులు కేసు నమోదు చేశారు.

# పెళ్లిపై నాకు నమ్మకం లేదు..: త్రిష వ్యాఖ్యలు



నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటి?' అని ప్రశ్నించగా.. ''నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదు'' అని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్ హాసన్ షాకయ్యారు.త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. ''పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదు'' అని ఓ సందర్భంలో చెప్పారు.

'థగ్ లైఫ్' విషయానికి వస్తే.. మణిరత్నం - కమల్ హాసన్ కాంబినేషన్ లో రూపొందిన చిత్రమే ఇది. సుమారు 38 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రమిది. శింబు, త్రిష కీలక పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ సినిమా నుంచి పెళ్లి సాంగ్ ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో చిత్రబృందం పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు చెప్పారు. ఇందులో పాల్గొన్న త్రిష.. ''థగ్ లైఫ్'లో అవకాశం వచ్చినందుకు సంతోషంగా భావిస్తున్నా. కమల్ హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టం'' అని తెలిపారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.